


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ప్రధాని మోదీ గుజరాత్ పర్యటన..!



ఆదివారం 26 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 65 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# పెరుగుతోన్న కోవిడ్ కేసులు,





దేశంలోని కొన్ని ప్రాంతాలలో కోవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఇప్పటికే రాష్ట్రాలు పడకలు, ఆక్సిజన్, మందులు, వ్యాక్సిన్ల లభ్యత గురించి సన్నాహాలు ప్రారంభించాయి. కోవిడ్ కేసులు నమోదైన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ, ఏపీ, తెలంగాణ, హర్యానా, యూపీ, ఉత్తరాఖండ్ ఉన్నాయి.

%×చీూూజూ+% ఇస్తోన్న తాజా డేటా ప్రకారం, భారతదేశంలో కొత్తగా ఉద్భవిస్తున్న కోవిడ్-19 వేరియంట్ %చీదీ%.1.8.1 ఒక కేసు, %ూఖీ%.7 వేరియంట్ నాలుగు కేసులు కనుగొన్నారు. కోవిడ్-19 కేసులకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శనివారం సమీక్షించారు. "తాజాగా వెలుగు చూసిన కోవిడ్ కేసుల్లో ఎక్కువ భాగం తేలికపాటివి, అన్నీ కేసులు గృహ సంరక్షణలోనే ఉన్నాయని తేల్చారు. అయితే, పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అప్రమత్తంగా ఉందని.. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోందని చెప్పారు. కొన్ని కేసులు ప్రధానంగా కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక వంటి

## భక్తులతో యాదాద్రి కిటకిట



యాదగిరి గుట్ట : వేసవి సెలవుల నేపథ్యంలో భక్తులతో యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయం కిటకిటలాడుతోంది. ఆదివారం వేకువ జాము నుంచే ఆలయ ఈవో వెంకట్రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తెలవారు జాము నాలుగు గంటల నుండే దేవాలయంలో మాడ వీధులు, ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

పరిశుభ్రత పనులన్నియు ఉదయము 4.30 గంటల లోపు తప్పని సరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీ స్వామి వారి అభిషేకంలో పాల్గొన్న భక్తులతో మాట్లాడి దేవస్థాన వసతి , పలు సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.

## ఫలించిన దర్యాప్తు బృందం ప్రయత్నాలు..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెడ్ కార్నర్ నోటీసు అమలు ప్రక్రియను అమెరికా ప్రభుత్వం ) ప్రారంభించింది. ప్రభాకర్ రావు ను అమెరికా నుంచి డిపోర్ట్ చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఆయనను అమెరికా నుంచి భారత్‌కు పంపించేందుకు యూఎస్ హోం ల్యాండ్ సెక్యూరిటీ ఏజెన్సీ చర్యలు చేపట్టింది. దర్యాప్తు బృందం ప్రయత్నాలు ఫలించాయి. ప్రభాకర్ రావు తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని భారత్ తిరిగి పంపొద్దని పిటీషన్ వేశారు. దీనిపై స్పందించిన దర్యాప్తు బృందం.. ప్రభాకర్ రావును రాజకీయ శరణార్థిగా గుర్తించకుండా ఫోన్ ట్యాపింగ్ అక్రమాలను నివేదిక రూపంలో పంపింది.



## తెలంగాణ డ్రోన్ దీదీలపై ప్రధాని మోదీ ప్రశంసలు

న్యూఢిల్లీ, మే 25: విశాఖపట్నం వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో తాను పాల్గొనున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. ప్రకృతి సౌందర్యానికి విశాఖపట్నం ప్రసిద్దిగాంచిందన్నారు. అక్కడ యోగా చేయడం గొప్ప అనుభూతిని ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం మన్ కీ బాత్‌లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ రేడియోలో ప్రసంగించారు. ఈ ఏడాది జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వైజాగ్ వేదికగా జరుగుతుందన్నారు.

ఏపీలో యోగా ఆంధ్ర..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగా ఆంధ్ర' (%శీస్త్రూఅఎష్ట్రతీఖ%) అనే ప్రత్యేక ప్రచారాన్ని నెల ముందే ప్రారంభించిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజేయడం, ప్రతి గ్రామానికి, పాఠశాలకు యోగా సాధనను పరిచయం చేయడం ఈ యోగా ఆంధ్ర ఉద్యమం ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. ఈ ఉద్యమంలో 10 లక్షల మందికిపైగా యోగా అభ్యాసకులు పాల్గొనబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రత్యేక శిబిరాలు, స్కూల్ యోగా ప్రోగ్రామ్‌లు, మెగా ఈవెంట్‌లు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమయ్యాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

మరోవైపు తెలంగాణలో డ్రోన్ దీదీలపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో మహిళలు డ్రోన్లతో వ్యవసాయం చేస్తున్నారన్నారు. గ్రామీణ మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగా శిక్షణ పొందారని వివరించారు. పండ్ల తోటలపై పురుగుమందులు, పిచికారీ కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరిని స్కై వారియర్స్‌గా ప్రధాని మోదీ అభివర్ణించారు. అందువల్ల కలిగే లాభాలను ఆయన సోదాహరణగా వివరించారు.. సాంప్రదాయ పద్ధతుల కంటే వేగంగా, సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చునన్నారు. నీటిని, మందుల వినియోగాన్ని 30%-%40% వరకు తగ్గించ వచ్చునని చెప్పారు. మహిళల ఆత్మవిశ్వాసం, స్వావలంబన పెరిగిందని గుర్తు చేశారు.

డ్రోన్ టెక్నాలజీని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడంలో ఇది ఒక గొప్ప ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికి ప్రభుత్వం మద్దతు ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 'డ్రోన్స్ ఫర్ అగ్రికల్చర్' పథకం కింద మహిళా సమూహాలకు రాయితీతో డ్రోన్లు అందిస్తోందని వివరించారు. శిక్షణా కేంద్రాలు, డ్రోన్ లైసెన్సింగ్ సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయని ఈ మన్ కి బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ విపులీకరించారు.



# ప్రధాని మోదీ గుజరాత్ పర్యటన..

!ప్రధాని మోదీ ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా గుజరాత్‌లో రెండు రోజుల పర్యటనలో రూ.82,950 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. భుజ్, దాహొూద్, గాంధీనగర్‌లలో ఇంధనం, రైల్వేలు, నీటి సరఫరా, పట్టణాభివృద్ధి వంటి రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులు ప్రారంభించబడతాయి. దాహొూద్‌లో రూ.24,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు, గాంధీనగర్‌లో రూ.5,536 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభం కానున్నాయి.

ప్రధాని మోదీ గుజరాత్ పర్యటన..! రూ.82,950 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభం!
%ాపీ చీుతీవఅఎతీు వీశీఎఱ
ఖీశీశ్రీశ్రీశీష బం
ప్రశీశీప్రశ్రీవ-అవఫం-అఏశీఅ
ాచీ్ాఖుంప్తు
ాచీ్ాఖుంప్తు ఎ ఖఙాఝభ్వస శీఅ: మీఎ 25, 2025 ఎ 7:36ాపీ
%ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా ప్రధాని మోదీ సోమవారం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో రెండు రోజులు పర్యటించనున్నారు. అక్కడ ఆయన భుజ్, దాహొూద్, గాంధీనగర్‌లలో రూ.82,950 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టులు ఇంధనం, రైల్వేలు, నీటి సరఫరా, పట్టణాభివృద్ధి, రోడ్డు, ఓడరేవు మౌలిక సదుపాయాలు, పర్యాటకం, సాంస్కృతిక ప్రదేశాల అభివృద్ధి వంటి కీలక రంగాల్లో ఉన్నాయి. గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసిన ఒక ప్రకటనలో మే 26న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదటగా భుజ్‌లో రూ.53,414 కోట్ల విలువైన పనులు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 33 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడం. శంకుస్థాపన చేయడం ద్వారా రాష్ట్రానికి బహుమతులు అందజేయనున్నారు.

వీటిలో సౌర విద్యుత్ ప్లాంట్లు, విద్యుత్ ప్రసార మార్గాలు, ఓడరేవుల ఆధునీకరణ, రోడ్ల నిర్మాణం, మతపరమైన ప్రదేశాలలో సౌకర్యాల అభివృద్ధి ఉన్నాయి. జామ్‌నగర్‌లో 220/66 కెవి బాబర్జర్ సబ్‌స్టేషన్, మోర్బిలో 11 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్, కచ్‌లో 10, 35 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌లు, బాబర్జర్‌లో 210 మెగావాట్ల సోలార్ పివి ప్రాజెక్ట్‌లను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు.

దాహొూద్‌లో 24,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించనున్నారు. దీనితో పాటు గాంధీధామ్‌లోని డిపిఎ పరిపాలనా కార్యాలయం, మాతా న మఢ్, ఖట్లా భవానీ, జాదు కుండ్ వంటి సాంస్కృతిక, మతపరమైన ప్రదేశాలలో పర్యాటక సంబంధిత అభివృద్ధి పనులు కూడా ప్రారంభించబడతాయి. ఖావ్దా పునరుత్పాదక ఇంధన రంగం నుండి విద్యుత్ ప్రసారం కోసం 800 కెవి హెచ్‌విడిసి ప్రాజెక్ట్, గాంధీధామ్‌లో తుఫాను నిరోధక భూగర్భ పంపిణీ నెట్‌వర్క్, కాండ్లాలో 10 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ వంటి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. మే 26న ప్రధానమంత్రి దాహొూద్‌లోని ఖరోడ్‌లో రూ.24,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు.

వీటిలో అత్యంత ముఖ్యమైనది లోకోమోటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ షాప్-రోలింగ్ స్టాక్ వర్క్‌షాప్, దీని ఖర్చు రూ. 21,405 కోట్లు, ఇందులో దేశంలోనే మొట్టమొదటి 9000 %న్రా% లోకోమోటివ్ ఇంజిన్ కూడా ఉంది. దీనితో పాటు, ఆనంద్-గోధ్రా, మెహ్సానా-పాలన్‌పూర్, రాజ్‌కోట్-హద్మతియా రైల్వే లైన్ల డబ్లింగ్, విద్యుదీకరణ వంటి పనులను కూడా అంకితం చేస్తారు. దాహొూద్, మహిసాగర్ జిల్లాల్లో స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి రూ.181 కోట్ల విలువైన నాలుగు నీటి సరఫరా పథకాలను ప్రారంభించనున్నారు, దీని వలన 193 గ్రామాలు, ఒక పట్టణంలోని 4.62 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది.

దాహొూద్ స్మార్ట్ సిటీ మిషన్ కింద రూ.233 కోట్ల వ్యయంతో గిరిజన మ్యూజియం, మున్సిపల్ కార్పొరేషన్ భవనం, ఇతర సౌకర్యాలను కూడా ప్రారంభించనున్నారు. పర్యటనలో రెండవ రోజు, మే 27న, ప్రధానమంత్రి గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు. ఇందులో పట్టణ మౌలిక సదుపాయాలు, రోడ్డు నిర్మాణం, గృహ ప్రాజెక్టులు ఉన్నాయి. వడోదర జిల్లాలో అమృత్-2 పథకం కింద రూ.581 కోట్లు, రూ.26 కోట్లతో నాలుగు లేన్ల రోడ్లు, వంతెనల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

# పెరుగుతోన్న కోవిడ్ కేసులు,

రాష్ట్రాల నుంచి కనిపిస్తున్నాయని వెల్లడించారు.

కర్ణాటక: కోవిడ్ కేసుల పెరుగుదల గురించి ఆందోళన కలిగించేదేమీ లేదని కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేష్ గుండూ రావు శనివారం చెప్పారు. కర్ణాటకలో ఈ ఏడాది 35 కోవిడ్ కేసులు నమోదయ్యాయని, గత 15 రోజుల్లో స్వల్ప పెరుగుదల ఉందన్నారు. ఈ నేపథ్యంలో సాంకేతిక సలహా కమిటీ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

ఢిల్లీ కోవిడ్ కేసులు: ఢిల్లీలో శుక్రవారం 23 కోవిడ్-19 కేసులు నమోదయ్యాయి. మూడేళ్లలో ఢిల్లీలో కోవిడ్-19 కేసులు నమోదవడం ఇదే మొదటిసారి. మొత్తం 23 మంది కోవిడ్ రోగుల ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని ఢిల్లీ ఆరోగ్య మంత్రి తెలిపారు.

హర్యానా: కోవిడ్-19 కేసుల ఇటీవలి పెరుగుదలను ఎదుర్కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుందని, ప్రజలు భయపడవద్దని హర్యానా ఆరోగ్య మంత్రి ఆర్తి సింగ్ రావు శనివారం ప్రజలకు హామీ ఇచ్చారు. మే 23న విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, హర్యానాలో నాలుగు యాక్టివ్ కోవిడ్-19 కేసులు నమోదయ్యాయి.

ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా, ఘజియాబాద్: ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో 55 ఏళ్ల మహిళకు కోవిడ్-19 పాజిటివ్‌గా తేలడంతో ఆమెను హోం క్వారంటైన్‌లో ఉంచినట్లు అధికారులు శనివారం తెలిపారు. యుపిలోని ఘజియాబాద్‌లో నలుగురికి కోవిడ్-19 పాజిటివ్‌గా తేలినట్లు శుక్రవారం అధికారులు తెలిపారు. దీంతో జిల్లాలో ఆరోగ్య శాఖ నిఘా పెంచింది.

మహారాష్ట్రలోని థానే: థానేలో శనివారం ఒక కోవిడ్ రోగి మరణించగా, ఎనిమిది కొత్త వైరల్ ఇన్‌ఫెక్షన్ కేసులు నమోదయ్యాయని థానే మున్సిపల్ కార్పొరేషన్ (టిఎంసి) తెలిపింది. థానేలో మొత్తం 18 మంది యాక్టివ్ కోవిడ్-19 రోగులు ఉన్నారని టిఎంసి తెలిపింది. వారిలో ఒకరు మాత్రమే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, మరికొందరు ఇంటి క్వారంటైన్‌లో ఉన్నారని టిఎంసి వెల్లడించింది.

ఉత్తరాఖండ్: ఎయిమ్స్ రిషికేశ్‌లో మూడు కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ముగ్గురు రోగులలో ఒకరు ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారని రిషికేశ్ ఎయిమ్స్ డైరెక్టర్ మీను సింగ్ తెలిపారు.

తెలంగాణ: హైదరాబాద్‌లో ఒక కోవిడ్ కేసు నమోదైందని అధికారులు శుక్రవారం తెలిపారు. రోగి (పల్మోనాలజిస్ట్) పూర్తిగా కోలుకున్నారని అధికారులు తెలిపారు. కూకట్‌పల్లి నివాసి అయిన సదరు వైద్యుడు ఐదు రోజులు కోవిడ్-19 ఐసోలేషన్ నిబంధనలను పాటించారని, అతనితో సంబంధం ఉన్న వారిని కూడా గుర్తించారని వైద్యాధికారులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు కేసులు: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం మాట్లాడుతూ గత 24 గంటల్లో రాష్ట్రంలో నాలుగు కోవిడ్-19 కేసులు నిర్ధారించబడ్డాయని చెప్పారు. విశాఖపట్నంలో మూడు, రాయలసీమ ప్రాంతంలో ఒకటి ఉన్నాయన్నారు.

## ఏ భాషనూ గుడ్డిగా వ్యతిరేకించవద్దు

నలిమెల భాస్కర్ తెలుగు నేల మీదనే కాదు దేశంలోనూ అరుదనిపించే విధంగా పద్నాలుగు భారతీయ భాషలు నేర్చారు. ఆయా భాషల్లో నుండి తెలుగు లోకి, తెలుగు నుండి కొన్ని భాషల్లోకి అనువాదాలు చేశారు. అనువాదంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. 1974 నుండి నేటి వరకు కవిత్వం, కథలు, నవలలు, అనువాదాలు, వ్యాస సంపుటాలు, భాషా గ్రంథాలు కలిపి నలభై పుస్తకాలు వెలువరించారు. వీటిలో భాషా నేపథ్యంగా ఉన్న పుస్తకాలు పది ఉన్నాయి. నలిమెల భాస్కర్ సప్తతి సందర్భంగా వారి భాషా కృషిని అభిప్రాయాలను తెలుసుకునే ఉద్దేశ్యంతో జరిపిన సంభాషణ ఇది.

మీరు పద్నాలుగు భాషలు నేర్చుకోవడం వెనుక ఉన్న కృషిని వివరిస్తారా?

మొదలు బాలాజీ పబ్లికేషన్స్ చెన్నై వారి 30 రోజుల్లో ఫలానా భాష నేర్చుకోండి పుస్తకాలతో ప్రారంభించాను. తర్వాత, ఆయా మాతృభాషీయులకు ఆంగ్లం నేర్పే పుస్తక మహల్ ఢిల్లీ వారి రెపిడెక్స్ పుస్తకాలని ఆశ్రయించాను. అయితే రెపిడెక్స్‌లోని ఆంగ్లంతో నేను ఆయా భారతీయ భాషలు అటు నుంచి ఇటు నేర్చుకున్నాను. ఆ తర్వాత డాల్టన్ పబ్లికేషన్స్ చెన్నై నుంచి వచ్చే అన్ని భాషల చందమామల్ని అందుకున్నాను. అలాగే చంపక్ బాలల పత్రిక ద్వారా భాషా పరిమళాలు ఆఘ్రాణించాను. ఇదంతా పఠనం. కానీ శ్రవణం కూడా కావాలి కదా! ఢిల్లీ ఆకాశవాణి కేంద్ర వార్తలు అన్ని భాషల్లో వినేవాడిని. దాదాపు దేశమంతా తిరిగాను అదో పెద్ద కథ.
తెలంగాణ పదకోశంతో పాటు తెలంగాణ భాష దేశ్య, సంస్కృత, తమిళ, క్రియా పదాలు పుస్తకాలు రాసిన మీరు తెలంగాణ తెలుగుదనం కాపాడుకోవడానికి ఏ సూచనలు చేస్తారు?

తెలంగాణ తెలుగైనా మరొకటైనా రక్షించుకోవాలంటే ముందుగా ఆ భాషా పదాలు, పదబంధాలు, జాతీయాలు, సామెతలు అన్నింటినీ నమోదు చేసుకోవాలి. భాషా చరిత్ర రాసుకోవాలి. వ్యాకరణం రచించాలి. రాష్ట్రం ఏర్పాటు ఐన తర్వాత కొంతవరకు సాహిత్య చరిత్ర నిర్మాణం జరిగింది. కొంత మేరకు పదకోశాలు వచ్చాయి. అయితే పూర్తిస్థాయి నిఘంటు నిర్మాణం గురించిన సోయి ఉండాలి. ఇక బోధనా భాషగా ఒకేసారి కాదుగాని, క్రమంగా ఒకటవ తరగతి నుండి ఓ ఐదారేళ్లలో ఆయా తరగతుల్లో ఇప్పుడున్న భాషకు బదులుగా తెలంగాణ భాషలోనే వాచక రచన జరగాలి. తెలంగాణ భాష అధికార భాషగా అన్ని రంగాల్లో అమలుకై ప్రయత్నించాలి.

అరవై ఏళ్లుగా ఎవరూ సాహసించని 'తెలుగు క్రియా పదకోశం' పనిని మీరు ఎలా ప్రారంభించారు? దాని అవసరం ఏమిటి?

1962 వశ్వనాథ సత్యనారయణ, మరుపూరు కోదండరామిరెడ్డి, యశోదా రెడ్డి మొదలైన వారు కలిసి, 'ఆంధ్ర క్రియా స్వరూప మణి దీపిక' పేరుతో ఓ క్రియా నిఘంటువు వేశారు. అది గొప్ప కృషి. అయితే, ఈ 60 ఏళ్ల కాలంలో ఆ నిఘంటువును పరివర్ధితం చేయాలన్న తలంపు ఎవరికీ రాకపోవడం శోచనీయం. ఆచార్య రవ్వా శ్రీహరి తరం దాదాపు పోయింది, పోతోంది. ఓ ఐదారేళ్ళుగా ఓ పెద్దమనిషి తన పేరు చెప్పుకోకుండా అదేపనిగా ఉత్తరాలు రాస్తూ నన్ను ఆ పని చేయవలసిందిగా పురికొలుపుతున్నాడు. '%ఎతీశీశీస శీజవతీ%' అని ఉత్తరం చివర ప్రతిసారీ రాసి ముగిస్తాడు. నా ఒక్కడి వల్ల అది సాధ్యమయ్యే పని కాదు. అయినా ఎట్టకేలకు ఓ ఏడాది పాటు పనిచేద్దామని సాహసించాను. నా దగరున్న దాదాపు 30 నిఘంటువుల్లోని క్రియా పదాలన్నీ 'ఐ' వరకు తీసుకున్నాను. నాకు గుర్తుకొచ్చిన క్రియా పదాలు చేర్చాను. ఒక పదానికి పూర్వం చెప్పని అర్థఛాయలు సైతం నాకు తోచినవి చెప్పాను. ఆరోపాలు మాత్రం చేర్చలేదు. 'అ' నుండి 'ఐ' వరకు చేసేసరికి అనారోగ్యం పాలై అక్కడికి ఆపేశాను. బూర్ల వంటి తర్వాతి తరం అందుకుంటారన్న ఆశ ఉంది మరి! ఇక, దీని అవసరం ఏమిటంటే%-% ఈ అరవై ఏళ్ల వ్యవధిలో అనేక కొత్త వస్తువులు ఆవిష్కరించబడ్డాయి. చాలా సంఘటనలు చరిత్రలో నమోదయినాయి. వీటన్నింటిని అమ్మనుడి లోనికి తెచ్చుకోవాలి. లాగిన్ అవ్వడం, లాగ్ అవుట్ కావడం%-% ఇట్లా చాలా

రాయణ, మరుపూరు కోదండరామిరెడ్డి, యశోదా రెడ్డి మొదలైన వారు కలిసి, 'ఆంధ్ర క్రియా స్వరూప మణి దీపిక' పేరుతో ఓ క్రియా నిఘంటువు వేశారు. అది గొప్ప కృషి. అయితే, ఈ 60 ఏళ్ల కాలంలో ఆ నిఘంటువును పరివర్ధితం చేయాలన్న తలంపు ఎవరికీ రాకపోవడం శోచనీయం. ఆచార్య రవ్వా
శ్రీహరి తరం దాదాపు పోయింది, పోతోంది. ఓ ఐదారేళ్ళుగా ఓ పెద్దమనిషి తన పేరు చెప్పుకోకుండా అదేపనిగా ఉత్తరాలు రాస్తూ నన్ను ఆ పని చేయవలసిందిగా పురికొలుపుతున్నాడు. '%ఎతీశీశీస శీజవతీ%' అని ఉత్తరం చివర ప్రతిసారీ రాసి ముగిస్తాడు. నా ఒక్కడి వల్ల అది సాధ్యమయ్యే పని కాదు. అయినా ఎట్టకేలకు ఓ ఏడాది పాటు పనిచేద్దామని సాహసించాను. నా దగరున్న దాదాపు 30 నిఘంటువుల్లోని క్రియా పదాలన్నీ 'ఐ' వరకు తీసుకున్నాను. నాకు గుర్తుకొచ్చిన క్రియా పదాలు చేర్చాను. ఒక పదానికి పూర్వం చెప్పని అర్థఛాయలు సైతం నాకు తోచినవి చెప్పాను. ఆరోపాలు మాత్రం చేర్చలేదు. 'అ' నుండి 'ఐ' వరకు చేసేసరికి అనారోగ్యం పాలై అక్కడికి ఆపేశాను. బూర్ల వంటి తర్వాతి తరం అందుకుంటారన్న ఆశ ఉంది మరి! ఇక, దీని అవసరం ఏమిటంటే%-% ఈ అరవై ఏళ్ల వ్యవధిలో అనేక కొత్త వస్తువులు ఆవిష్కరించబడ్డాయి. చాలా సంఘటనలు చరిత్రలో నమోదయినాయి. వీటన్నింటిని అమ్మనుడి లోనికి తెచ్చుకోవాలి. లాగిన్ అవ్వడం, లాగ్ అవుట్ కావడం%-% ఇట్లా చాలా క్రియలను మాతృభాషలో చెప్పవచ్చా అన్నది ఆలోచించాలి. కాని పక్షంలో వాటినైనా నిఘంటువుల్లో చేర్చాలి కదా! గత ఆరు దశాబ్దుల్లో వేలకొద్దీ క్రియా పదాలు కొత్తవి వచ్చి ఉంటాయి. తెలుగు భాషలో ఉన్నన్ని మూల ధాతువులు ఏ ఇతర ద్రావిడ భాషల్లోనూ లేవని ఈ తరానికి ఎఱుక పరచడం కూడా ఈ కోశం ఉద్దేశం. అందుకే, వీలైనన్ని పర్యాయపదాలు ఇచ్చాను. క్రియలకు అర్థ వివరణ చేసేటప్పుడు మన భాషలోని దేశ్య క్రియల మీద దృష్టి పెడితే మనమందరం అబ్బుర పడిపోయే పద సంపద మన కళ్ళ ముందు కదలాడుతుంది.
భాష పేరుతో ఏర్పడ్డ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాష అన్ని రంగాల్లో అమలు జరగాలంటే ఎటువంటి చర్యలు తీసుకోవాలి?

ఒక్కటే! అది... భాషా ఉద్యమం. ఏ ఉద్యమమైనా మొదట చిన్నగానే ఆరంభమవుతుంది. చాలామంది ఈ ఉద్యమంలో ఇప్పటికే పని చేస్తున్నారు. ఎందుకో పూర్తి మద్దతు భాషా ప్రియుల నుంచి, మాతృభాషాభిమానుల నుండి లభించడంలేదేమో! మనకు సీరియస్‌నెస్ తక్కువ. భాషోద్యమకారులు అందరూ భేషజాలు ఉంటే వదులుకొని కలవాలి. అధికార భాష అమలు మొదట సచివాలయంలో జరగాలి. మన దృష్టి అక్కడ కేంద్రీకరించి పాలనా భాషగా బోధనా భాషగా న్యాయస్థానాల్లోనూ అన్ని కార్యాలయాల్లోనూ అమలు గురించి గట్టిగా ప్రయత్నించాలి. దైనందిన వ్యవహారంలో అలవోకగా అనివార్యంగా దొర్లే ఆంగ్ల పదాలకు తెలుగులో సమానార్థకాలు చెల్లుబాటు కావాలి. నూతన పద కల్పన సృజనాత్మక, నిరంతర ప్రక్రియ. ఆ పదాలు హాయిగా అర్థవంతంగా ఉండాలి గానీ, నోరు తిరగని సంస్కృత పదాలు తెచ్చుకోకూడదు, అవసరమైతే తప్ప! ఇలాంటివన్నీ ఒక చక్కటి వాతావరణంలో చర్చించుకునేందుకు ప్రభుత్వాలు పూను కోవాలి. లేదంటే, అకాడమీలు విశ్వవిద్యాలయాలు ముందుకు రావాలి. భాషా సాంస్కృతిక శాఖ ఈ విషయంలో చొరవ తీసుకోవచ్చు. అసలు ఇంతవరకు తెలంగాణలో అధికార భాష సంఘాధ్యక్ష నియామకమే కాలేదు. అలాగే సాహిత్య అకాడమీ అధ్యక్ష పదవి నియామకమూ జరగలేదు.
ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం తదితర భాషల ఒత్తిడిని తట్టుకొని నిలబడాలంటే తెలుగు భాషలో జరగాల్సిన కృషి ఏమిటి?

ఏ భాషనూ గుడ్డిగా వ్యతిరేకించవద్దు. ఒకటి, కనీసం ప్రాథమిక విద్యవరకైనా మాతృభాషలో బోధించాలి. ఇంగ్లీషు ప్రపంచం మీద రుద్దబడింది. అది, తెలుగు కావ్య భాష కన్నా మూడొందల ఏళ్ల అనంతర భాష. కానీ, ఆ భాషలో శాస్త్ర సాంకేతికాది పుస్తకాలన్నీ అనువదించబడి ఉన్నై. అలాగే, సంస్కృతంలోనూ అనేక శాస్త్రాలు రచించబడి ఉన్నాయి. హిందీని జాతీయ భాషగా చేసినందువల్ల అందులోనూ ఈ విజ్ఞానం ఉంది. మొదట చేయాల్సింది ఏమంటే%-% మనం తెలుగులోనికి శాస్త్ర సాంకేతికాది సర్వశాస్త్రాలని అనువ దించుకోవాలి. అట్లా అనువాదం చేసేటప్పుడు ప్రధానంగా పదాల విషయంలో తెలుగులో సమానార్థకాలైన మాటలు ఉన్నాయా అని ఆలోచించాలి. ప్రాచీన సాహిత్యంలోనూ ప్రజల వాడుకలోనూ చక్కని అర్థపుష్టి కలిగిన తెలుగు పదాలు వేలల్లో ఉన్నాయి. ఒకవేళ కొన్ని పలుకులు లేనప్పుడు కొత్త మాటల కూర్పు జరగాలి. అదీ సాధ్యం కానప్పుడు మూల భాష లోని నుడులను ఉన్నవి ఉన్నట్లుగా తెచ్చుకోవడం తప్పేమీ కాదు! ఇప్పటికే తెలుగులో వాగరి, సం.వెం. రమేష్, వాచస్పతి, పారుపల్లి మొదలైన వాళ్లు ఈ కొత్త మాటల కూర్పు విషయంలో పనిచేశారు, చేస్తున్నారు. అయితే మనది ఏకోన్ముఖంగా సాగుతున్న పని కాదు. ఒక 'కన్నడ కావలి సంఘ'లాగానో, తంజావూర్ పండిత పరిషత్ వలెనో కొనసాగుతున్న పని కాదు. ప్రపంచంలోని విజ్ఞానాన్నంతా తెలుగులోనికి ఒంపుకున్నప్పుడు, నింపుకున్నప్పుడు మన కొరత తీరుతుంది. పూర్వం అరబ్బీ లోనికి ఉపనిషత్తుల దగ్గర నుంచి అన్నీ వెళ్లాయి. హిబ్రూ భాష ఇప్పటికీ ఓ గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. ముందు ప్రభుత్వాలకు ఆ స్పృహ ఉండాలి.

# భక్తులతో యాదాద్రి కిటకిట

మహోన్నత ఆదర్శమూర్తి పూలే
%ూదీచీ ,ాబఎశ్రీఅంప్త ఙఛ్వ - మీఎ 26 , 2025 ఎ 04:40ాపీ

%సామాజిక సంస్కరణలు, సమానత్వం, విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేసిన మహోన్నతమైన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

%ూశీఅఖుఎ్ాతీుఎష్తుఎుతీ%: మహోన్నత ఆదర్శమూర్తి పూలే
వెనుకబడిన వర్గాల వికాసానికి స్ఫూర్తి ప్రదాత: పొన్నం

హైదరాబాద్, మే 25 (ఆంధ్రజ్యోతి): సామాజిక సంస్కరణలు, సమానత్వం, విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేసిన మహోన్నతమైన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన మహాత్మా జ్యోతిరావు పూలే సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సామాజిక మార్పు, సంస్కరణలు, సమానత్వం, మహిళా సాధికారత కోసం జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే దంపతులు అమూల్యమైన సేవలను అందించారని కొనియాడారు.

ప్రముఖ సామాజిక వేత్త కంచె ఐలయ్య సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పూలే సినిమాను తెలుగులో డబ్బింగ్ చేయించనున్నట్లు తెలిపారు. పూలే సినిమా వీక్షించిన వారిలో ప్రభుత్వ సహలదారు కేశవ రావు, సామాజిక వేత్త కంచె ఐలయ్య, ఎంపీలు సురేష్ షెట్కర్, అనిల్ కుమార్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తదితరులు ఉన్నారు.

# ఫలించిన దర్యాప్తు బృందం ప్రయత్నాలు..

కాగా ఇప్పటికే ప్రభాకర్ రావుకు నాంపల్లి కోర్టు జూన్ 20వ తేదీ లోపు హాజరుకావాలని.. లేకుంటే ప్రకటిత నేరస్తుడిగా ప్రకటిస్తామని నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.
జూన్ 20వ తేదీ వరకు గడువు..

కాగా ఈ కేసులో కీలక నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు ప్రొక్లెయిమ్డ్ అఫెండర్ (ప్రకటిత నేరస్థుడు) నోటీసులు జారీ అయ్యాయి. ప్రభాకర్‌రావు పోలీసు విచారణకు హాజరుకానందున ఆయనను ప్రకటిత నేరస్థుడిగా ప్రకటించాలని కోరుతూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌ను నాంపల్లి కోర్టు అనుమతించింది. అయితే, ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది అభ్యర్థన మేరకు న్యాయస్థానం జూన్ 20వ తేదీ వరకు గడువు ఇచ్చింది. జూన్ 20లోగా ప్రభాకర్‌రావు దర్యాప్తు అధికారి ముందు హాజరు కాని పక్షంలో ఆయనను ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు తారామతిలోని ప్రభాకర్ రావు ఇంటికి వెళ్లిన సిట్ అధికారులు.. అక్కడి గోడకు నోటీసు అంటించారు.

%ూశ్రీంశీ =మఎ%: వంశీకి ఏమైనా జరిగితే ప్రభుత్వం పడిపోతుందా..రా చూద్దాం..

గడువులోగా విచారణకు హాజరు కాకపోతే..

గడువులోగా ప్రభాకర్ రావు విచారణకు హాజరు కాకపోతే.. ప్రకటిత నేరస్థుడిగా గుర్తించి ప్రభాకర్‌రావుకు చెందిన స్థిర, చర ఆస్తులను దర్యాప్తు అధికారులు సీజ్ చేసే అవకాశం ఉంది. కాగా, ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ప్రభాకర్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ఇప్పటికే తోసిపుచ్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావును అమెరికా నుంచి రప్పించడం కోసం దర్యాప్తు అధికారులు ఇంటర్‌పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసులు కూడా జారీ చేయించారు. ప్రభాకర్‌రావు తప్పనిసరిగా విచారణకు హాజరుకావాల్సిందేనని లేకపోతే ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసు ద్వారా అమెరికా అధికారులతో మాట్లాడి ఆయనను స్వదేశానికి రప్పించే ప్రయత్నం చేస్తామని సిట్ అధికారులు పేర్కొన్నారు.

# మహోన్నత ఆదర్శమూర్తి పూలే



వెనుకబడిన వర్గాల వికాసానికి స్ఫూర్తి ప్రదాత: పొన్నం

హైదరాబాద్, మే 25 (ఆంధ్రజ్యోతి): సామాజిక సంస్కరణలు, సమానత్వం, విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేసిన మహోన్నతమైన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన మహాత్మా జ్యోతిరావు పూలే సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సామాజిక మార్పు, సంస్కరణలు, సమానత్వం, మహిళా సాధికారత కోసం జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే దంపతులు అమూల్యమైన సేవలను అందించారని కొనియాడారు.
ప్రముఖ సామాజిక వేత్త కంచె ఐలయ్య సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పూలే సినిమాను తెలుగులో డబ్బింగ్ చేయించనున్నట్లు తెలిపారు. పూలే సినిమా వీక్షించిన వారిలో ప్రభుత్వ సహలదారు కేశవ రావు, సామాజిక వేత్త కంచె ఐలయ్య, ఎంపీలు సురేష్ షెట్కర్, అనిల్ కుమార్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తదితరులు ఉన్నారు.

## గిరిజన దర్బార్ కి ఐటీడీఏ అధికారులు సకాలంలో హాజరు కావాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

భద్రాచలం మే 25
భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు ఎండీ మునీర్ మృతి....

**బెల్లంపల్లి అక్షరం న్యూస్ 26**

సీనియర్ జర్నలిస్టు ఎండీ మునీర్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయ న హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆస్ప త్రిలో చికిత్స పొందుతూ ఈ తెల్లవా రుజామున మృతి చెందారు. సింగరే ణిలో ఉద్యోగిగా కూడా పనిచేశారు ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేశారు. కొంతకాలంగా అనారోగ్యం పాలై చికిత్స పొందుతు న్నారు. ఎండీ మునీర్ మందమర్రిలో సింగరేణి కార్మిక కుటుంబంలో
జన్మించారు. జర్నలిస్టుగా, ఉద్యమ కారుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వామపక్ష భావజాలంతో అనేక విప్లవ ఉద్యమాలు నడిపారు. ప్రధానంగా సింగరేణిలో జర్నలిస్టుగా కార్మి కుల పక్షాన నిలిచారు. ఈ సమయంలో పలు పత్రి కల్లో పనిచేశారు. తెలం గాణ ఉద్యమంలో సింగ రేణి జేఏసీ చైర్మన్ ఉండి ప్రత్యేక రాష్ట్ర సాధనకై ఉద్యమ సం ఘాలను ఏకం చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ
రోజు సాయంత్రం మునీర్ అంత్యక్రి యలు మంచిర్యాల జిల్లా మందమర్రిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.
సీఎం రేవంత్ సహా పలువురి సంతాపం...
సీనియర్ పాత్రికేయుడు ఎండీ మునీర్ మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. వృత్తి పట్ల నిబద్ధత, సామాజిక ఉద్యమాల పట్ల అంకితభావం కలిగిన ఆయన మరణం పాత్రికేయ లోకానికి తీరని లోటు అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ
సందర్భంగా మునీర్ కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ సీఎం కేసీఆర్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, సీనియర్ నేతలు,



సింగరేణి అధికారులు, జర్నలిస్టులు, కార్మిక సంఘాల నాయకులు , బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు ఎండి షఫీ, అధ్యక్షుడు కారుకూరి సదానందం, ప్రధాన కార్యదర్శి మనోజ్ పాండే, ఉపాధ్యక్షుడు దండే బోయిన భాస్కర్ సంతాపం తెలిపారు.

# నేను న్నా... అధైర్య పడకండి..



మూగజీవాలు కోల్పోయిన రైతులకు అండగా మంత్రి పొంగులేటి..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 25 (అక్షరంన్యూస్)**

ఖమ్మం రూరల్ : నేనున్నానని... అధైర్య పడకండని.. 75 మూగజీవాలు కోల్పోయిన రైతులతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.. ఆదివారం మధ్యాహ్నం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు తండా గ్రామంలో కొందరి రైతులకు చెందిన సుమారు 75మేకలు మృత్యువాత పడ్డాయి.. మేతకు వెళ్లిన మేకలు మృత్యువాత పడడంతో రైతుల ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి.. దీంతో స్థానిక గిరిజన రైతులు కన్నీరు మున్నీరయ్యారు.. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ తదితరులు రైతులను ఓదార్చి మూగజీవాల ఘటనను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామ హాయం రఘురాం రెడ్డి తక్షణమే రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తామని ఫోన్ ద్వారా రైతులకు హామీ ఇచ్చారు.

# నేడు మద్నూర్ కేంద్రంలో జాతీయ తిరంగా ర్యాలీ

**మద్నూర్ / మే25(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మద్నూర్ కేంద్రంలో సోమవారం రోజున ఆపరేషన్ సిందూర్ విజయ ఉత్సవా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని స్థానిక యువత తెలిపారు. తేది 26 న సోమవారం రోజున తిరంగా ర్యాలీ సాయంత్రం 4:00 గంటలకు శ్రీ లక్ష్మి నారాయణ మందిరం నుండి ర్యాలీ గాంధీ చౌక్ గుండా పాత బస్టాండ్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పహాల్గం దుర్ఘటన తరువాత దేశ సైనికులు శత్రువు దేశానికి వణుకు పుట్టించి వారికి కాళ్ళ బేరానికి వచ్చే విధంగా గుణ పాఠం నేర్పించిన మన సైనికుల విజయ స్ఫూర్తి, దేశ రక్షణలో మన సైనికులు ప్రాణాలను అర్పించిన వారి యొక్క త్యాగానికి ప్రతీగా తిరంగా ర్యాలీ నిర్వహించి అమర వీరులైన సైనికులకు శ్రద్ధాంజలి పాటించడం జరుగుతుందని తెలిపారు. తిరంగా ర్యాలీ లో స్థానిక ప్రజలు, యువత, ఆయా పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశ సైనుకులకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారికి సంకేతం ఈ తిరంగా ర్యాలీ ద్వారా ఇవ్వనున్నారు. సోమవారం రోజున ర్యాలీ సాయంత్రం 4 :00 గంటల నుండి ప్రారంభం కావడం జరుగుతుందని తెలిపారు.""సీనియర్ సిటిజన్ క్యారమ్స్ ఛాంపియన్షిప్ సాధించిన ఎం నరసయ్య




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ హైదరాబాద్ ఏఎస్ రావు నగర్ లో నిషా స్పోర్ట్స్ అకాడమీ మొట్టమొదటిసారిగా నిర్వహించిన సీనియర్ క్యారమ్స్ ఛాంపియన్షిప్ పోటీలలో ఎన్టిపిసికి చెందిన ముషీనం నరసయ్య ఛాంపియన్షిప్ సాధించారు. తన సమీప ప్రత్యర్థి అబ్దుల్ సలాం పై ఏకపక్షంగా రెండు గేములు గెలిచి విన్నర్గా నిలిచారు. ఈనెల 24న ప్రారంభమైన ఈ సీనియర్ సిటిజన్ మెన్స్ అండ్ ఉమెన్స్ క్యారమ్స్ పోటీలు ఆదివారం ముగిసాయి. మెన్స్ అండ్ ఉమెన్స్ విభాగంలో లీగ్ కమ్ నాకౌట్ సిస్టం లో జరిగింది పోటీలలో విజయం సాధించి ఛాంపియన్స్ గా నిలిచిన ఎం నర్సయ్యకు హైదరాబాద్ క్యారమ్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేంద్రన్ బహుమతి అందజేశారు. సీనియర్ చాంపియన్షిప్ గెలుచుకున్న నరసయ్య విజయం పట్ల గోదావరిఖని చెందిన క్యారమ్స్ క్రీడాకారులు వేముల కృష్ణయ్య బంగారి రాజయ్య విజయ్ కుమార్ కొమ్ము రవి వివి రావు శ్యాం డెక్కు శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# భవన నిర్మాణ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 25:**

భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవిం చడానికి భవన నిర్మాణ రంగాల కార్యికులు ఈ నెల 26న (సోమవారం) ఛలో హైదరాబాద్కు అధిక సంఖ్యలో తరలి రావాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య పిలుపునిచ్చారు. మండలంలోని నిడిగొండలో ఆదివారం జరిగిన భవన నిర్మాణ రంగాల కార్మికుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ సిఎం రేవ%శీ% రెడ్డితో భవన నిర్మాణ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మికులు హైదరాబాద్కు సోవ వారం ఉదయం 8 గంటల వరకు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. బిఎన్ఆర్కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చ%శీ%ద్రంకు సిఎం సోమవారం సమయం కేటాచించినందున ప్రతి గ్రామం నుండి కార్మికులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కాడా క్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు తూడి అంజయ్య, ఉపాధ్యక్షులు బిక్షపతి, రాజు, గొడిశాల ఐలేష్ కోశాధికారి కుంటి రాంనర్సయ్య. చాట్ల మైసయ్య, భాస్కర్, మహేందర్. ఎడ్ల యాకస్వామి. ప్రకాష్, మేకల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా అభివృద్ధికి సహకరించడం సింగరేణికే గర్వకారణం

**తెలంగాణ ప్రాంత విద్యాభివృద్ధికి సింగరేణి పూర్తి సహకారం**

**సీఎండీ ఎన్. బలరామ్**

**సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఈసీఈ భవంతిని ఉస్మానియా వీసీ శ్రీ కుమార్ మొలుగారంతో కలిసి ప్రారంభించిన సీఎండీ**



హైదరాబాద్/ కొత్తగూడెం మే 25

వందేళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగి అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో తరగతి గదుల నిర్మాణానికి సహకరించడం తమ సంస్థకు ఎంతో గర్వకారణంగా ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. తెలంగాణలో విద్యా రంగాన్ని ఆధునికీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎప్పుడూ అందిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ శాఖ లో దాదాపు రెండు కోట్ల రూపాయల సింగరేణి సిఎస్ఆర్ నిధులతో



నిర్మించిన తరగతి గదుల కాంప్లెక్స్ ను ఆయన యూనివర్సిటీ ఉప కులపతి శ్రీ కుమార్ మొలుగారం తో కలిసి ప్రారంభించారు.
సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మైనింగ్ ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించడానికి కూడా పూర్తిస్థాయిలో సహకరించిందని, అలాగే ప్రస్తుత ఉస్మానియాలోని మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో సింగరేణి తరపున అధ్యాపకులను కేటాయించిందని, ప్రొఫెసర్ ఛైర్ పథకం కింద నిధులు కూడా కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇవే కాకుండా పెద్దపల్లి జిల్లాలో జేఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించినట్లు తెలిపారు.
ఉస్మానియా యూనివర్సిటీ ఉప కులపతి శ్రీ కుమార్ మొగులారం మాట్లాడుతూ 13 దశాబ్దాల చరిత్ర గల సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతానికి గర్వకారణమని, ఉస్మానియా యూనివర్సిటీకి సింగరేణి అందించిన ఆర్థిక సహాయం మరువలేనిదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో మైనింగ్ బోధన తిరిగి ప్రారంభించేందుకు కూడా పూర్తి సహకారం అందించిందని కొనియాడారు. ఇకపై కూడా సింగరేణి తన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేశ్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్, ఈసీఈ విభాగ అధిపతి ప్రొఫెసర్ డి.రామకృష్ణ, సింగరేణి అధికారులు ఎన్.భాస్కర్, జి.రమేశ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర లేక పొగాకు నిప్పంటించిన రైతులు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 25:**

మండలంలోని కూర్చపల్లితో పాటు రాఘవపుర్ గ్రామానికి చెందిన రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పొగాకు పంటకు సరియైన గిట్టుబాటు ధర లేక హనుమకొండ -హైదరాబాద్( ఎన్.హెచ్ 163) జాతీయ రహదారిపై రాఘువా పూర్ బస్ స్టాండ్ వద్ద పొగాకును రోడ్డుపై వేసి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పొగాకును తగలబెట్టి సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పొగాకు రైతుల పట్ల వెంటనే స్పందించి పొగాకు రైతులకు క్వింటాల్ కు కనీసం 15వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించి పొగాకు రైతులను ఆదుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాద గిరి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సాదం అశోక్,రాజు, మల్లేష్,నరేష్, వెంకయ్య,తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి సాహితీ సమీక్ష పోటీల్లో మంత్రి ప్రగడకు ప్రధమ బహుమతి

**ఖమ్మం జిల్లా బ్యూరో మే 25**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త మంత్రి ప్రగడ శ్రీనివాసరావుకు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సాహితీ సమీక్ష పోటీల్లో ప్రధమ బహుమతి లభించింది. హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఆదివారం జరిగిన పురస్కారాల ప్రధానోత్సవంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడాల హరికృష్ణ, ఐఏఎస్ అధికారిని శ్రీజన , మాజీ సీనియర్ ఐఏఎస్ అధికారి పార్థసారథి, ప్రముఖ సాహితీవేత్త అయినంపూడి శ్రీలక్ష్మి చేతుల మీదుగా మంత్రి ప్రగడ శ్రీనివాసరావు ప్రథమ బహుమతి అందుకున్నారు. క్యాన్సర్ మహమ్మారితో బాధపడుతున్న సాహితీవేత్త ఐనంపూడి శ్రీలక్ష్మి క్యాన్సర్ పై రాసిన మోనోలాగ్ ఆఫ్ ఏ వూండెడ్ హార్ట్ సుదీర్ఘ కవితకు సమీక్ష పోటీలు నిర్వహించగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 200 మంది సుప్రసిద్ధ సాహితీవేత్తలు పాల్గొనగా మంత్రి ప్రగడ శ్రీనివాసరావుకు ప్రథమ బహుమతి లభించింది. గతంలో వైజాగ్ సాహితీ సంస్థ నిర్వహించిన కథల పోటీల్లో మంత్రి ప్రగడ రాసిన మట్టే మనిషి కథకు రెండు రాష్ట్రాల స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ నిర్వహించిన కథల పోటీల్లో మంత్రి ప్రగడ రాసిన సమిధ కథకు బహుమతి లభించింది. మంత్రి ప్రగడ శ్రీనివాసరావు కథా రచయితగా, కవితల రచయితగా , సన్మాన పత్రాల రచయితగా , సాహితీ వేదికల నిర్వాకునిగా , సాహితీ రచనల సమీక్షకునిగా,



ఉపాధ్యాయుడిగా, వ్యాఖ్యాతగా రాణిస్తున్నారు. సినీ కథల రచయితగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్న మంత్రి ప్రగడ శ్రీనివాసరావును జిల్లాకు చెందిన సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లాలో రాజ్యాంగ రక్షణకు మాలల మహా జాతర

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జూన్ 8 ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగు జిల్లా వ్యాప్త మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాజ్యాంగ రక్షణ కొరకు మాలల మహా జాతర పేరిట నామకరణం చేసి కరపత్ర ఆవిష్కరణ ఆదివారం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాలు కొత్తగూడెం, భద్రాచలం, పినపాక,ఇల్లందు, అశ్వరావుపేట నియోజకవర్గాల్లో ఉన్నటువంటి మాల కుటుంబాలన్నీ రాజకీయాలకు అతీతంగా జూన్ 8న జరగబోయే మాలల ఆత్మీయ సమ్మేళనంలో సాంస్కృతిక కార్యక్రమాల తో, ఆటపాటలతో, పిల్లలు, పెద్దలు అందరూ కలిసి సంతోషంగా పాల్గొనాలని,రాజ్యాంగాన్ని రక్షించుకొనుటకు, మాలల హక్కులను కాపాడుకొనుటకు భవిష్యత్తులో ముందుకు ఏ విధంగా పయనిద్దామని, భవిష్యత్తు కార్యాచరణ కూడా అందరూ కలిసి నిర్దేశించుకోవాలని, దాని కొరకు మాల లు అందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని, ఈ జిల్లా వ్యాప్త ఆత్మీయ సమ్మేళనం మనందరికీ ఒక వేదిక అని, సమ్మక్క సారక్క జాతర, మహా కుంభమేళాలను తలపించేలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాలల మహా జాతర జరగాలని, ఆదివారం ఆవిష్కరించిన కరపత్రం ప్రతి ఇంటి తలుపు తట్టాలని, జిల్లాలో ఉన్న మాల కుటుంబాలు ప్రతి ఒక్కరూ జూన్ 8న జరగబోయే ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ



## హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కి పి.ఆర్ ని సన్మానించిన ఎన్జీవో పదవిదులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 25 అక్షరం న్యూస్:**
రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవలే నియమితులైన అనుముల జగన్ ను ఆదివారం పిఆర్ ఫౌండేషన్ ఫర్ సొసైటీ వెల్నెస్ అండ్ ఎంపవరమెంట్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అసోసియేషన్ ఎన్నికల్లో 990 ఓట్ల మెజార్టీతో గెలవడం హైకోర్టు చరిత్రలో రికార్డు అని న్యాయవాదులకు రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. జగన్ స్వగ్రామమైన నిర్మల్ జిల్లాకు వెళ్లి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పీ.ఆర్. ఫౌండేషన్ ఫౌండర్ పోనంపల్లి రవి, ఎం.డీ. కాటిపెల్లి శ్రీనివాస్, లాయర్లు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైనాల రాజును సన్మానించిన గొల్ల,కురుమ సంఘం నాయకులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 25 అక్షరం న్యూస్:**
కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజును గొల్ల కురుమ సంఘం నాయకులు ఆదివారం జూలపల్లి లో ఘనంగా సన్మానించారు. గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన బీరన్న గుడి నిర్మాణానికి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా నిధులు మంజూరు చేయించి తమ వంతుగా సైతం ఆర్థిక సహాయం అందజేసిన వైనాల రాజును గొల్ల కురుమలు శాలువతో సత్కరించారు. అలాగే వీరన్న ఆలయంలో ఇటీవల భారీ ఎత్తున వీరన్న కొలుపు ఉత్సవాలు ఘనంగా సన్మానించిన ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ నాయకులు కొమ్ము వెంకన్న కొమ్ము రాయమల్లు కొమ్ము రాజ్యం నలిగే పర్వతాలు బూస తిరుపతి మారవుల ముత్యాలు పోచాలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న పట్నం మల్లన్న ఒగ్గు కథ పై అవగాహన..!



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 25 అక్షరం న్యూస్ :**
కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని పర్వతాల మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మల్లన్న పట్నం - మల్లన్న ఒగ్గు కథ పై యువకులకు అవగాహన కల్పించారు. మల్లన్న పట్నం ఎలా వేయడం.. మల్లన్న ఒగ్గు కథ ఎలా చెప్పాలి, డోలు, జగ్గు, తాళాలు ఎలా వాయించాలి అనే వాటిపై ఒగ్గు కళాబృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీడియో చిత్రీకరణ చేశారు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా యువతరానికి పట్నాలు వెయడం, ఒగ్గు కథ చెప్పడం, డోలు, జగ్గు, తాళాలు వాయించడం పై అవగాహన కల్పించినట్లు కార్యక్రమం నిర్వాహకులు తెలియజేశారు. ఒగ్గు బీర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కుంట సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలాబోయిన చిన్న తిరుపతి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ శేవ్వ శంకరయ్య, పర్వతాల మల్లిఖార్జున స్వామి ఆలయ చైర్మన్ ఎలాబోయిన కుమార్, ఒగ్గు కళాకారులు ఎలాబోయిన కొమురయ్య, ఎలబోయిన పెద్ద రాములు, ఎలాబోయిన చిన్న రాములు, ఎలాబోయిన రమేష్, ఎలాబోయిన మల్లయ్య, ఎలాబోయిన మనోహర్, ఎలాబోయిన రామ్మూర్తి, ఎలాబోయిన లక్ష్మణ్, ఎలాబోయిన నగేష్, నరేష్, సురేష్, రాహుల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమలు సందర్శించిన ఆర్ ఎస్ సి ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్థానిక వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధాశ్రమమును ఆదివారం ఆర్ ఎఫ్ సి ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజ్ హంస, రమేష్ ఠాకూర్ డీజీఎం మెకానికల్, మరియు సోమనాథ్ హెచ్ ఆర్ డి జి ఎం సందర్శించారు. ఈ సందర్భముగా వారు ఆశ్రమ పరిసరాలను భవనాన్ని ఈ చుట్టూ వాతావరణన్ని గమనించి ఆశ్రమ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ఉదయ రాజ్ హంస మాట్లాడుతూ జీవిత చరమకాలములో వృద్ధులకు మంచి ఆవాసము దొరికిందని అందరూ కలిసిమెలిసి ప్రేమతో ఆప్యాయతతో కలిసి ఉండాలని సూచించారు. ఆశ్రమ నిర్వాహకులు పి టి స్వామి జి సత్తయ్య జాకా సత్యనారాయణ మరియు శ్రీనివాస రావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జామియా మస్జిద్‌లో ముగిసిన ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్

### పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే గొప్ప సంపద మంచి చదువు సంస్కారమే జామియా మస్జిద్ ఇమామ్ ముఫ్తీ : యాకుబ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /అక్షరం న్యూస్/ మే 25:**
పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే గొప్ప సంపద మంచి చదువు సంస్కారాలే నని జామియా మస్జిద్ ఇమామ్ ముఫ్తీ యాకుబ్ అన్నారు. ఏప్రిల్ . 26నుంచి నెల రోజుల పాటు మెదలైన ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ ఆదివారం మే.25 తో ముగిసాయి. ఈ సమ్మర్ క్యాంప్ నందు కొత్తగూడెం చుట్టుపక్కల వార్డుల నుంచి సుమారు 350 మంది పిల్లలు ఈ సమ్మర్ క్యాంప్ నందు పాల్గొన్నారు. నెల రోజుల పాటు జరిగిన ఈ సమ్మర్ క్యాంప్ నందు దివ్య ఖురాన్,అరబ్బీ, ఉర్దూ తదితర అంశాల్లో పిల్లలకు తర్ఫీదు నిచ్చారు. ఇందులో ముఖ్యంగా పేదవారి పట్ల మన బాధ్యత,

పొరుగు వారి పట్ల మన నడవడిక, చదువులో రాణించడం, పరిసరాల పరిశుభ్రత, జాలి, దయ, పెద్దల పట్ల మర్యాద తదితర అంశాలపై పిల్లలకు తర్ఫీదు నిచ్చారు. ముగింపు కార్యక్రమం సందర్భంగా జామియా మస్జిద్ ఇమామ్ ముఫ్తీ యాకుబ్ మాట్లాడుతూ ఇస్లాం అంటేనే శాంతి అని, ఈ రోజుల్లో ఇస్లాం పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడం ఎంతైనా ఉందని, ఎండా కాలం సెలవులను సద్వినియోగం చేసేందుకు పిల్లలకు మంచి విద్యా బుద్దులు



నేర్పేందుకు జామియా మస్జిద్ వేదికైందనీ , ఇక్కడి కి పిల్లలను రోజు తీసుకు వచ్చి తీసుకెళ్ళే తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇక ముందు కూడా ఎవరైనా ఉర్దూ, అరబిక్ భాషను నేర్చుకునేందుకు ఉత్సాహ వంతులైన వారికి కూడా ఉచితంగా చదివించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతితో పాటు శిక్షణ తరగతులకు హాజరైన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ నదీమ్, జియా, హఫీజ్ జలీల్, ఇమ్రాన్, షమ్ శుద్దిన్, అస్మత్, అక్రమ్, సోహైల్, తదితదులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో నీ వెంబడి నిలబడి గెలిపించుకున్నది నీకు తెలియదా

### గడ్డం వివేక్ కుటుంబ సభ్యులపై ఫైర్ అయినా ఐ ఎన్ టి యు సి నాయకులు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 25 అక్షరం న్యూస్:**
ఉద్దేశపూర్వంగానే ఐటి శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు పై అసుక్కు వెళ్ళబోకుతున్నారని కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తున్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ కుటుంబం కుల రాజకీయాలు మానుకోవాలని ఐ ఎన్ టి యు సి ఆర్ జి 3 అండ్ ఏపీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి తొ పాటు ఎస్సీ, ఎస్టీ, పిట్ కార్యదర్శులు రామిల్ల మనోహర్, కిషన్ నాయక్, సదానందం మరియు మైనార్టీ, బీసీ నాయకులు నారెడ్ల శ్రీనివాసరావు, మందల



కొమురయ్య, ఎండి జుబేర్ తీవ్రంగా ఖండించడం జరిగింది. ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీ( శ్రీపాద భవన్) ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గడ్డం వివేక్ కుటుంబం ఇంతకు ముందు ద్రోహం చేసింది, మల్లీ ద్రోహం చేస్తోంది అని ఈ పద్ధతి మార్చుకోవాలని అన్నారు. సమస్య ఉంటే అధిష్టానానికి చెప్పుకో కానీకులం పేరు చెప్పి మంథని నియోజకవర్గంలో స్విచ్ పెట్టొద్దు తెలిపారు. ఇటీవల సరస్వతి పుష్కరాల ప్రారంభానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఫోటో లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేయించడం తగదన్నారు. మీరు ఎన్ని పార్టీలు తిరిగొచ్చినా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నందున శ్రీధర్ బాబు చొరవ తీసుకొని పెద్ద మెజార్టీతో గెలిపించాలని ఇక్కడున్నటువంటి నాయకులతో పాటు ఐ ఎన్ టి యు సి నాయకులను కూడా పిలిచి చెప్పడం వలన మంథని నియోజకవర్గంలో భారీ మెజార్టీ కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఐఎన్టియుసి నాయకులు కష్టపడడం మూలంగా మంథనిలో భారీ మెజార్టీ వచ్చిన విషయాన్ని మరిచిపోవద్దని మరియు పద్ధతి మార్చుకుంటే బాగుంటుందని ఐఎన్టియుసి నాయకులు హెచ్చరించారు. మచ్చలేని నాయకుడిగా నీతి నిజాయితీతో పనిచేస్తున్న ఐటీ శాఖ మంత్రి లేకుంటే వివేక్ కు కాంగ్రెస్ లో స్థానం ఉండేదా అని నిలదీశారు. కాకా వెంకటస్వామి కాంగ్రెస్ కోసం పనిచేశారు ఆయనకు పార్టీ అనేక పదవులు కట్టబెట్టిందన్నారు. కేంద్రమంత్రిని చేసి గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. కాక వెంకట స్వామి కుటుంబం కాబట్టే మీ గురించి శ్రీధర్ బాబు అంత కష్టపడి గెలిపించిన విషయాన్ని మరువద్దని అన్నారు,మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మీ పార్టీలో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నం చేసుకో అది చేతకాదు కానీ తప్పుడు ఆరోపణలతో కాంగ్రెస్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తే బాగుండదని హితవు పలికినారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శులు గడ్డం తిరుపతి యాదవ్, ఎల్లంకి రామారావు, రాజకుమార్, బ్రాంచ్ కార్యదర్శి సత్రం సమ్మయ్య, సాయి కృష్ణ, బెల్లం శ్రీను, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కే సుధాకర్, ఓసి వన్ సెక్రటరీ వెంకటస్వామి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఈ కుమారస్వామి, ఎల్ల సందీప్, రవి, ఈ శ్రీనివాస్, సతీష్, నరేందర్, జి రవి, శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# తల్లాడలో సుదీర్ఘ సేవలందించిన కానిస్టేబుల్ బాలాజీ బదిలీ..

**చాకచాక్యంగా వ్యవహరించి ఎంతోమంది ప్రాణాలు కాపాడిన వైనం...**

**జిల్లా ఉన్నతాధికారులు చేతుల మీదుగా ఎన్నో అవార్డులు, రివార్డులు...**

**తల్లాడ మండలంలో సుస్థిర స్థానాన్ని పదిల పరుచుకున్న బాలాజీ...**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 25/ తల్లాడ (అక్షరంన్యూస్)**
పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన కానిస్టేబుల్ గా, ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ప్రాణదాతగా తల్లాడ పోలీస్ కానిస్టేబుల్ బాణోతు బాలాజీ పేరు తెచ్చుకున్నారు. ఖమ్మం జిల్లాలోని తల్లాడలో ఒకే మండలంలో సుమారు 8మంది ఎస్ఐల దగ్గర విధులు నిర్వహించిన కానిస్టేబుల్ గా మంచి రికార్డును, పేరు ప్రఖ్యాతలను సొంతం చేసుకున్నాడు. ఏడేళ్ల పాటు విధులు నిర్వహించి అటు పోలీస్ శాఖలో, ప్రజాప్రతినిధుల్లో, తల్లాడ మండల ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నాడు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి అనేకమంది ప్రాణాలను కాపాడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కరోనా కష్టకాలంలో సైతం వెనకడుగు వేయకుండా ప్రజలు ఎవరు ముందుకు రాకపోయినప్పటికీ ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచారు. దొంగతనాల్లోనూ, మిస్సింగ్ లోనూ, సెల్ ఫోన్ చోరీల్లో అనేక ఘటనల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించి వాటిని చేదించడంలో తనకంటూ ప్రత్యేక పాత్రను పోషించి జిల్లా ఉన్నత అధికారుల నుండి రివార్డులు, అవార్డులు అందుకున్నారు. సేవల్లోనూ గుర్తింపు..నిత్యం బిజీగా ఉండే పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే తన తండ్రి బానోతు బాలకృష్ణ పేరు మీద అభాగ్యుల సత్రాన్ని నిర్మించారు. కల్లూరు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ప్రధాన రహదారి పక్కన అభాగ్యుల సత్రాన్ని నిర్మించి ఎంతో మంది అభాగ్యులకు అండగా ఉంటున్నాడు. అదేవిధంగా అనేక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొంటూ తన సేవా భావాన్ని చాటుకున్నాడు. ఖమ్మం ట్రాఫిక్ కు బదిలీ..తల్లాడలో ఏడేళ్ల పాటు విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో భాగంగా ఖమ్మం ట్రాఫిక్ కు బదిలీ అయ్యారు. మండలంలో సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన ఒదుకు గాను ఆయన బదిలీని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. విధి నిర్వహణలో బదిలీ సర్వసాధారణం గనుక ఆయన ఖమ్మంలో కూడా పేరు, ప్రఖ్యాతలు సాధించి, మంచి హొదాలో ఉండాలని ఇక్కడ ప్రజలు కోరుకుంటున్నారు.





## డ్రైనేజీ కాలువల నిర్మాణ పనుల పరిశీలన

**హుస్నాబాద్/సిద్దిపేట మే 25(అక్షరం న్యూస్)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆదివారం డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి పరిశీలించారు. డ్రైనేజ్ కాలువల నిర్మాణ పనులకు సంబంధించిన పురోగతిని మంత్రికి తెలియజేశారు. అనంతరం బస్టాండులో ఉడిపోయిన పిఓపి లను పరిశీలించి వాటిని సరి చేయించాలని డిపో మేనేజర్ తో చరవాణి ద్వారా మాట్లాడి తెలియజేశారు.



# పెళ్లిరోజున నిరుపేద కుటుంబానికి ఆపన్న హస్తం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని కాకతీయ నగర్ లో నివాసముండే పాషా అనే నిరుపేద కుటుంబానికి ఆదివారం భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాషా భార్య గత 12 సంవత్సరాలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు నసీమా తమ సంస్థ ద్వారా గోదావరిఖనికి చెందిన లతా-రామ్మోహన్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా రూ.5 వేలను అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనసారా కోరుకుంటూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ ముస్తఫా, కాంగ్రెస్ నాయకులు గట్ల రమేష్, సామాజిక స్వచ్ఛంద సేవకులు బొల్లం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మసీదు నూతన కమిటీ అధ్యక్షునిగా షేక్ మస్తాన్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 25/ తల్లాడ (అక్షరంన్యూస్)**





తల్లాడ పట్టణానికి చెందిన షేక్ మస్తాన్ మరోసారి నూతన కమిటీ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. ఆదివారం తల్లాడ మసీదు లో జరిగిన కమిటీ సమావేశంలో ముస్లిం సోదరులు మరోసారి ఏకగ్రీవంగా మస్తాన్ ను ఎన్నుకున్నారు. ముస్లిం సోదరులకు అందుబాటులో ఉంటూ ముస్లింల సమస్యల పరిష్కరించడంలోనూ,పరిష్కరించడంలోనూ సేవలంది ంచడ ంలోనూ నమ్మకంగా పనిచేస్తున్న షేక్ మస్తాన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ నిజాముద్దీన్,(చికెన్ బచ్చే), మండల కమిటీ సభ్యులుగా షేక్ మెహెరాజ్, రోబో,డాక్టర్ సైదా, షేక్ నిజం, మదర్, బాజీ, షరీఫ్, యాకుబ్ పాస, షబ్బీర్ పాషా, మస్తాన్, బడే మియా, నాగుల్ మీరా, బాబు , బాబా, జాన్ బాబు, మున్నా, యాకూబ్, జాక్రియ, ఎస్కే హైమత్, , ఎస్కే నిజాం. తదితరులు పాల్గొన్నారు. తల్లాడ మండల కోఆప్షన్ సభ్యులు షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.

## విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్......




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 25 (అక్షరంన్యూస్)**

ఖమ్మం సిటీలోని డాక్టర్ గణేష్ ఎండోకేర్ హాస్పిటల్లో ఆదివారం విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ ల ఆధ్వర్యంలో గణేష్ ఎండోకేర్ హాస్పిటల్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని సంఘం గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ప్రారంభించారు. డాక్టర్ గణేష్ పత్తి నూట ఎనిమిది మంది విశ్రాంత పోలీసు అధికారులకు వారి జీవిత భాగస్వాములకు మరియు కుటుంబ సభ్యులకు ఉచిత పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ పత్తి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తనది మొట్టమొదటి ఎండోకేర్ హాస్పిటల్ అని విశ్రాంత ఉద్యోగులు, వృద్ధులు షుగర్ వ్యాధి పెరగకుండా నియంత్రణలో ఉంచుకోవాలని ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం, క్రమము తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రక్తంలో చక్కెర,రక్తపోటు, కొలెస్ట్రాల్ ను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం మందులను నిరంతరం తీసుకోవడం చాలా ముఖ్యమని ఎలాంటి అశ్రద్ధకు తావిచ్చినా ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే అన్నారు. వందల సంఖ్యలో వచ్చిన విశ్రాంత పోలీసు అధికారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రక్త పరీక్షలతోపాటు చికిత్సలు అందించిన డాక్టర్ గణేష్ పత్తి ని గౌరవాధ్యక్షులు లావుడియా రాములు నాయక్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణలు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు యస్ సంజీవరావు, బి నాగేశ్వరరావు, రిటైర్డ్ సిఐలు ఎస్ఐలు ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దారా బాలరాజు పార్థివదేహానికి నివాళులర్పించిన.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వారి సతీమణి మల్లు నందిని విక్రమార్క..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 25 (అక్షరంన్యూస్)**

మధిర పట్టణ పరిధిలోని ఆత్కూరు గ్రామంలో మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతికి గురైన మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మల్లు నందిని దంపతులు హుటాహుటిన హైదరాబాదు నుండి మధిర చేరుకొని బాలరాజు పార్ధివదేహానికి నివాళులర్పించి,కన్నీటి పర్యంతమయ్యారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మేమున్నామనే భరోసా ఇచ్చారు. దారా బాలరాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అన్నారు.

# ఇల్లందు అఖిల భారత యాదవ మహాసభ అడ్ హాక్ కమిటీ

### పాల్గొన్న జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 25 (అక్షరంన్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య సమక్షంలో మున్సిపల్ పరిధిలోని యాదవులు ఆదివారం నాడు సమావేశమై అఖిల భారత యాదవ మహాసభ తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ సలహాదారులుగా ప్రభు నాథ్ యాదవ్, కన్వీనర్ గా మారి రామ లింగం యాదవ్, ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలోఅఖిల భారత యాదవ మహాసభ చేపట్టబోయే కార్యక్రమాల గురించి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పడిన తాత్కాలిక కమిటీని అభినందించిన సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 100 సంవత్సరాలు నిండిన అఖిల భారత యాదవ మహాసభ ఈనాడు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తుందని, ఆ జెండా అండతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మన యాదవులు ఐక్యంగా పనిచేస్తున్నారని, వ్యక్తిగత సమస్యలతో ఏర్పడిన కొన్ని సంఘాలు అన్ని నదులు సముద్రంలో కలిసినట్లు ఏనాటికైనా ఈ సంఘాలు మళ్లీ అఖిల భారత యాదవ మహాసభ జండా క్రిందకు రావాల్సిందేనని, మన యాదవుల సమస్యలు అనేకం ఉన్నాయని, వాటిని సాధించుకోవాలంటే ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ, వర్గ విభేదాలు ఉన్నప్పటికీ మనమంతా ఐక్యంగా ఉంటేనే, మన వారిని చైతన్యం చేస్తేనే తప్ప మనం సాధించుకోలేమని వివరించారు. బీసీ ఎస్సీ ఎస్టీలు అధికంగా ఉన్నప్పటికీ అగ్రకులాల వాళ్ళు ఐక్యంగా ఉండబట్టే వాళ్లు రాజ్యాధికారాన్ని సాధించుకుంటున్నారని తెలిపారు. మనలో మనకు చిచ్చుపెట్టి ఇతర కులాల వారి సహాయంతో మన అభివృద్ధిని మనమే నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. రాబోయే ఇల్లందు మున్సిపల్ ఎన్నికలలో 24 వార్డులలో మన యాదవుల సత్తా ఏమిటో చూపించి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవులమంతా చైతన్యం కావాల్సిన అవసరం ఉందని చిలకల వెంకట నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు చేతుల నాగేశ్వరరావు, పుట్ట ఉపేందర్,మోరి మేకల కోటయ్య , బండారి ప్రభాకర్, దుంపటిరవి, వంగపండ్ల నాగరాజు, కావేటి రమేష్, కోడి రాజేందర్, మేకల నాగేశ్వరరావు కొడారి రాజేందర్, ఎల్లబోయిన ప్రేమ్ కుమార్ పగడాల పవన్, దగ్గుల లింగయ్య కాసాని రాజేష్, కోడి లక్ష్మయ్య, చందా సైదులు రాసాల లింగయ్య, పోటు వెంకన్న, బొల్లినేని నాగరాజు, జోన బోయిన సాంబయ్య మండల వీరన్న కోడి లక్ష్మీనారాయణ, సంఘ బిక్షపతి, ఈర్ల శ్రీకాంత్, మందా



వెంకన్న, చందా ఐలయ్య వాకదాని వలరాజు, జట్టు కిషోర్ కుమార్, శీలం నగేష్, వినోద్, తదితర యాదవ బంధుమిత్రులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సాహితీ సమీక్ష పోటీల్లో మంత్రి ప్రగడకు ప్రథమ బహుమతి...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 25 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త మంత్రి ప్రగడ శ్రీనివాసరావుకు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సాహితీ సమీక్ష పోటీల్లో ప్రథమ బహుమతి లభించింది. హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఆదివారం జరిగిన పురస్కారాల ప్రధానోత్సవంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడాల హరికృష్ణ, ఐఏఎస్ అధికారిని శ్రీజన , మాజీ సీనియర్ ఐఏఎస్ అధికారి పార్థసారథి, ప్రముఖ సాహితీవేత్త అయినంపూడి శ్రీలక్ష్మి చేతుల మీదుగా మంత్రి ప్రగడ శ్రీనివాసరావు ప్రథమ బహుమతి అందుకున్నారు. క్యాన్సర్ మహమ్మారితో బాధపడుతున్న సాహితీవేత్త ఐనంపూడి శ్రీలక్ష్మి క్యాన్సర్ పై రాసిన మోనోలాగ్ ఆఫ్ ఏ వూండెడ్ హార్ట్ సుదీర్ఘ కవితకు సమీక్ష పోటీలు నిర్వహించగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 200 మంది సుప్రసిద్ధ సాహితీవేత్తలు పాల్గొనగా మంత్రి ప్రగడ శ్రీనివాసరావుకు ప్రథమ బహుమతి లభించింది. గతంలో వైజాగ్ సాహితీ సంస్థ నిర్వహించిన కథల పోటీల్లో మంత్రి ప్రగడ రాసిన మట్టే మనిషి కథకు రెండు రాష్ట్రాల స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ నిర్వహించిన కథల పోటీల్లో మంత్రి ప్రగడ రాసిన సమిధ కథకు బహుమతి లభించింది. మంత్రి ప్రగడ శ్రీనివాసరావు కథా రచయితగా, కవితల రచయితగా , సన్మాన పత్రాల రచయితగా , సాహితీ వేదికల నిర్వాకునిగా , సాహితీ రచనల సమీక్షకునిగా, ఉపాధ్యాయుడిగా, వ్యాఖ్యాతగా రాణిస్తున్నారు. సినీ కథల రచయితగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్న మంత్రి ప్రగడ శ్రీనివాసరావును జిల్లాకు చెందిన సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

# రైతులకు వినియోగంలో లేని రైతు బజార్!

### కోట్లరూపాయలతో రైతు బజార్ భవనం ఏర్పాటు. వ్యవసాయం మార్కెటింగ్ శాఖ, మార్కెట్ పాలకవర్గం నిర్లక్ష్యం వల్ల తెరుచుకొని భవనం. రోడ్లపై రైతులు, చిరు వ్యాపారస్తుల ఇక్కట్లు.

**హుస్నాబాద్/సిద్దిపేట మే 25 (అక్షరం న్యూస్)**





రైతులు కష్టపడి పండించిన పంటల ను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రజలకు విక్రయించేందుకు నిర్మించిన రైతుబజార్ ఖాళీగా దర్శన మి స్తుంది.రైతుబజార్‌ను నిర్వహి ంచాల్సిన వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం ఆ వైపు దృష్టి పెట్టకపోవడంతో నిరుపయోగంగానే ఉంది. కొన్ని కోట్ల రూపాయలతో హుస్నాబాద్ పట్టణంలోని వారపు సంతకు దగ్గరలోనే రైతుబజార్ నిర్మించారు. రైతు బజార్‌లో రైతులు పండించిన పంటలను పెట్టి విక్రయించేందకు గదులు, స్టాళ్ల నిర్మాణం చేపట్టారు.అనంతరం అంగరంగ వైభవంగా మంత్రి చేతుల మీదుగా రైతుబజార్‌ను ప్రారంభించారు. ప్రారంభించి నెలలు గడుస్తున్నా కానీ తెరుచుకొని రైతు బజార్ భవనం. రోడ్లపై రైతులు, చిరు వ్యాపారస్తుల ఇక్కట్లు! రోడ్లపై రైతులు,చిరు వ్యాపారస్తుల బాధలు వర్ణాదితంగా మారయి. ఒకవైపు ట్రాఫిక్ నిబంధనలు, మరోవైపు పోలీస్ అధికారుల సూచనలు, పట్టణంలోని వారపుసంత, ప్రధాన చౌరస్తాలో రోజువారీ మార్కెట్ ఉండటం వల్ల రైతులు పండించిన పండ్లు,కూరగాయలను ప్రధాన రోడ్లపై అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. కోట్ల రూపాయలతో భవనం ఏర్పాటు చేసుకున్న ఫలితం లేదు. రోడ్లపై రైతులు మరియు చిరు వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్న అధికారులు, పాలకవర్గం పట్టించుకున్న దాఖలు లేవు.వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ అధికారులు,మార్కెట్ కమిటీ పాలక వర్గం మధ్య సమన్వయం లేకపోవడంతో రైతుబజార్‌ను భవనం నిరూపయోగంగా పడి ఉందని ప్రజల్లో గుసగుసలు వినబడుతున్నాయి .కానీ ఇక్కడికి రైతులను తీసుకొచ్చి వారు పండించిన పంటలను అమ్ముకునే దిశగా పని చేయడంలో అధికారులు మరియు పాలకవర్గం విఫలమయ్యారు. ఇకనైనా రైతుల, చిరు వ్యాపారస్తులు బాధను అర్థం చేసుకొని త్వరితగతిన రైతు బజార్ ను అందుబాటులోకి తీసుకోరావాలని రైతులు పలువురు కోరుకుంటున్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన జర్నలిస్టులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 25 /తల్లాడ (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రు నరసింహారావు, పద్మావతి దంపతులు కుమారులు ఉమా శంకర్, లోహిత్ కుమార్ పంచెకట్టు వేడుక ఆదివారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు దేవబత్తినీ సీతారాములు, గొడ్ల బాబురావు, గొడ్ల ప్రశాంత్ చెర్రీ, షేక్ మెహరాజ్, ధూపాటి నరేష్ రాజు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వైద్య పరిశోధనలో తెల్దారుపల్లి వాసికి డాక్టరేట్..

### తండ్రి బాటలో తనయుడు కన్నెగంటి ప్రవీణ్ కుమార్





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 25 (అక్షరంన్యూస్)**

గత నాలుగు సంవత్సరాలుగా కెమిస్ట్రీ విభాగంలో క్యాన్సర్ వైద్యంలో వాడే మందుల కెమికల్ కాంబినేషన్స్ పై కన్నెకంటి ప్రవీణ్ కుమార్ చేసిన పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందాయి. ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందిన కన్నెకంటి ప్రవీణ్ కుమార్ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ హైదరాబాద్ లో రసాయనశాస్త్ర విభాగంలో "డిజైన్ అండ్ సింతసిస్ ఆఫ్ న్యూ ఇమిడజోల్ డెరివేటివ్స్ యాస్ యాంటి క్యాన్సర్ ఏజెంట్స్" అనే అంశంపై చేసిన పరిశోధనలు ఉత్తమ ఫలితాలు అందించడంతో ఈ నెల 22న హైదరాబాద్ లో డాక్టరేట్ అందుకున్నాడు. ప్రొఫెసర్ టి.నర్సింహస్వామి పర్యవేక్షణలో హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ సైన్సెస్( ఐఐసిటి), సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయాలజి (సిసియంబి) సహకారంతో తాను చేసిన పరిశోధనల ఫలితాలను అత్యంత ప్రతిష్టాత్మకమైన జర్నల్ ఆఫ్ మాలిక్యులార్ స్ట్రక్చర్ (ఎల్స్వియర్)సైన్స్ మ్యాగ్జిన్ లో వెల్లడించగా ఉత్తమ పరిశోధనగా ప్రశంసలు పొందింది. క్యాన్సర్ వ్యాధి ట్రీట్మెంట్ లో వాడే మందులపై తాను చేసిన ప్రయోగాల ఆధారంగా తయారుచేసే మందులవలన క్యాన్సర్ వ్యాధిని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చునని శాస్త్రీయంగా నిరూపించాడు. క్యాన్సర్ వైద్యంలో ప్రస్తుతం వాడుతున్న మందులలో వాడే రసాయనాల కాంబినేషన్స్ కంటే తాను సూచించిన రసాయనాల మిశ్రమాన్ని తగు మోతాదుల్లో వాడితే క్యాన్సర్ వ్యాధిని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చునని శాస్త్రీయంగా నిరూపించినట్లు ప్రవీణ్ ఈ సందర్భంగా తెలిపాడు.'యాంటి ప్రోస్టేట్ క్యాన్సర్','హ్యూమన్ లంగ్ క్యాన్సర్',బ్రెస్ట్ క్యాన్సర్ పై పరిశోధనా పత్రాలు అత్యంత ప్రామాణికంగా వెలువరించినట్లు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శంకర్ లింగం, చైర్మన్ పురుషోత్తమ రెడ్డి వెల్లడించారు.ప్రవీణ్ కుమార్ ప్రాథమిక విద్యను సాంఘిక సంక్షేమ గురుకులంలో చదవడం గమనార్హం. అంతర్జాతీయ స్థాయిలో సంక్షేమ గురుకులాల సత్తా చాటడం అభినందనీయమని తెలంగాణ గురుకుల ఆల్ రెసిడెన్సియల్ ఎంప్లాఈస్ అసోసియేషన్ మల్టీజోనల్ అధ్యక్షుడు ఐనాల సైదులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ.. తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల, దమ్మపేటలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న డాక్టర్ కన్నెకంటి వెంకటేశ్వర్లు తన ఇద్దరు పిల్లలు (ప్రవీణ్ కుమార్, ప్రతిభ)లను గురుకులాల్లోనే చదివించి ఆదర్శంగా నిలిచారన్నారు. కూతురు కన్నెకంటి ప్రతిభ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆప్తమాలజి లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి పారా ఆఫ్తాల్మిక్ మెడికల్ ఆఫీసర్ ఉద్యోగం సాధించగా కొడుకు ప్రవీణ్ కుమార్ కెమిస్ట్రీలో డాక్టరేట్ సాధించి నేటి గురుకుల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఉద్యోగం చేస్తూ ఎకనమిక్స్ లో డాక్టరేట్ సాధించి తన గ్రామంలోని తోటివారికి స్ఫూర్తినిచ్చిన కన్నెకంటి వెంకటేశ్వర్లు తన ఇద్దరు పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ ను పలువురు గురుకుల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఐనాల సైదులు, దూలం యల్లయ్య, శ్రీనివాసులు, ఉషారత్నం, యల్.ఉపేందర్, మిరియాల ధర్మారావు, మధన్ లాల్, నాగరాజు, రామారావు, ఐ.భగవత్, మేళ్ళచెర్వు జానకి, సౌగంధి యసస్విని, సాయిలిఖిత, ప్రతిభ, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ ఆసుపత్రి భరత్ టీం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్టిపిసి కృష్ణానగర్ లోని రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం మెడికవర్ ఆసుపత్రి భరత్ టీం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. రామగుండం



ఎన్టిపిసి ప్రాంతం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వైద్య శిబిరానికి తరలివచ్చారు. ఈ శిబిరంలో హాజరైన రోగులకు గుండె చెవి ముక్కు కంటి వైద్య నిర్ధారణ చేశారు. ఈ మెడికవర్ ఆసుత్రి డాక్టర్లు గుండె నిపుణులు డాక్టర్ కె ప్రవీణ్ కుమార్, డాక్టర్ కె సతీష్ ఇఎన్టి భరత్ – టీమ్ ఫౌండేషన్ సభ్యులు... బోడిగే భరత్ గౌడ్, కూర మాజీ రెడ్డి, బత్తుల సమ్మయ్య, ఓల్లాల సురేష్, మార్చిడి మహేందర్, ఓల్లాల రామ్మోహన్ గౌడ్, సోంపల్లి సంపత్ రావు జనగామ లింగయ్య గొట్టి నాగరాజు మారుతి బుక్క శ్రీనివాస్ అజయ్ న్యూ మిరియాల బక్క రెడ్డి, కడవలి రవీందర్, దుర్గం నరసయ్య నరసింహారెడ్డి, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పేదలకు చేయూతనివ్వడమే లయన్స్ క్లబ్ లక్ష్యం...

**ఖమ్మం క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ -నిరుపేద మహిళకు కుట్టు మిషన్ అందజేత..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 25 (అక్షరంన్యూస్)**

సమాజంలోని పేదలకు తమ వంతు కర్తవ్యంగా వారికి చేయూతనిస్తూ ఆదుకోవడమే తమ లక్ష్యమని ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు అన్నారు. శనివారం రాత్రి స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో క్లబ్ కమిటీ సమావేశం డాక్టర్ బొల్లికొండ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నేరు వరద బాధితులను ఆదుకోవడంలో తాము ముందున్నామన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఆర్థిక వనరులను సమకూర్చుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన నిరుపేద మహిళ చామకూరి పావనికి దాదాపు 7వేల రూపాయల విలువ చేసే కుట్టు మిషన్ ను అందజేశారు. ఆ గ్రామానికి చెందిన నరసయ్య ఆమె ఆర్థిక స్థితిగతులను తన దృష్టికి తీసుకురాగా ఆమె కుటుంబ పరిస్థితిని పరిగణలోకి తీసుకొని ఈ కుట్టు మిషన్ కు ముందుగా ఆమెను ఎంపిక చేశామన్నారు. పావనికి సమావేశం అనంతరం కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, పి డి జి లయన్ డాక్టర్ రాఘవరెడ్డి, ఆర్ సి లయన్ డిపిసి రావు, లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు కమర్తపు కిరణ్, విశ్వేశ్వర రావు, ఎన్ వెంకటయ్య, దుర్గా నాగేశ్వరరావు, జగదీష్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ పోలీస్ లైన్ ఫ్రెండ్స్ ఆత్మీయ సమ్మేళనం సన్మానం..



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 25 (అక్షరంన్యూస్)**

ఓల్డ్ పోలీస్ లైన్ ఖమ్మం ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఆత్మీయ సమ్మేళనం సన్మాన కార్యక్రమం శ్రీనివాసనగర్ బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాలు నందు నిర్వహించడం జరిగింది. ముందుగా పెద్దలు మన నుంచి భౌతికంగా దూరం ఇన వారి ఆత్మ శాంతికి మౌనం పాటించి తరువాత రిటైర్ ఐన వారికి సన్మానం జరపడం అయింది. అదే విధంగా ప్రమోషన్ వచ్చిన వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం జరుపుటకు కృషి చేసిన ఫ్రెండ్స్ అందరికీ ధన్యవాదములు. ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఓల్డ్ పోలీస్ లైన్ ఫ్రెండ్స్ 200 కోటర్స్ లో ఉన్న వాళ్ళ తల్లిదండ్రుల పిల్లలతో గ్రూప్ క్రియేట్ చేయడం ఈరోజు ఆత్మీయ మిత్రుల సమ్మేళనం మరియు సన్మానం సీఐలు మరియు ఎస్సైలకు సన్మానం నిర్వహీ%శీ%చట%శీ% జరిగింది. అందులో పాత పోలీసుల మిత్రుల అందరూ కలిసి ఆనందంగా వారి వారి తీపి జ్ఞాపకాలను పంచుకోవడం జరిగింది. ఈ గ్రూపు అందరిని కలపటానికి ముఖ్యులు బోలె పాషా కాజా అలీ, నల్ల శ్రీనివాస్, సుజావుద్దీన్ గౌరవ అధ్యక్షులు రవికుమార్ రిటైర్డ్ అడిషనల్ డిసిపి మరియు ఉమా శంకర్ వీరి సారథ్యంలో ఈరోజు గెట్ సుమారు 300 మందితో టుగెదర్ ప్రోగ్రాం జరిగింది. ఈ గెట్ టుగెదర్ విచ్చేసిన గ్రూప్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు

# ఉత్సాహంగా కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణ..

## 21 కేంద్రాల్లో మండల స్థాయి శిక్షణ..

## జిల్లా ప్రత్యేక అధికారిగా ఎస్ఐఈటి డైరెక్టర్ విజలక్ష్మి బాయి

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 25 (అక్షరంన్యూస్ )**

జూన్ 12నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమ అమలులో భాగంగా అన్ని కేడర్ల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలు ప్రస్తుత వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ వ్యవహారాలు చూస్తుండటంతో ఉన్నతాధికారులు సైతం విద్యాశాఖకు సంబంధించి ప్రతి చిన్న కార్యక్రమ నిర్వహణకు పూర్తిస్థాయిలో మార్గదర్శనం చేస్తున్నారు. దీంతోపాటు ఈ శిక్షణ కార్యక్రమాలకు ఈసారి ముందుగానే తగిన నిధులు మంజూరు చేశారు. జిల్లాకేంద్రంలో జిల్లా స్థాయి శిక్షణా శిబిరాలు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మండల స్థాయిలో శిక్షణా శిబిరాలు ఏర్పాటుచేశారు. ఈ నెల 13 నుంచి 30 వరకు ఈ శిక్షణ కార్యక్రమాలు జిల్లా స్థాయిలో కొనసాగుతుండగా మండలస్థాయి శిక్షణా శిబిరాలు ఈ నెల 19 నుంచి 24 వరకు నిర్వహించారు. ఈ శిక్షణలో మొత్తం 5,276 మంది ఉపాధ్యాయులు, హెచ్ఎం లు పాల్గొంటున్నారు.

**శిక్షణకు పకడ్బందీ ఏర్పాట్లు :** జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ కోర్సు డైరెక్టర్ గా స్వీయ పర్యవేక్షణలో ఈ శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఉపాధ్యాయ శిక్షణ కళాశాలకు సుదీర్ఘకాలంగా ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న సత్యనారాయణ డీఈవోగా రావడంతో ఉపాధ్యాయుల శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఉపాధ్యాయ శిక్షణలో అయన తనకున్న అనుభవాన్ని జోడించి జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు, ఎంఈఓ లతో ప్రత్యేకంగా చర్చించి సమగ్రమైన శిక్షణ ప్రణాళికను పకడ్బందీగా రూపొందించారు. శిక్షణా శిబిరాల నిర్వహణకు గాను ఎస్ఐఈటి డైరెక్టర్ విజలక్ష్మి బాయిని జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించారు. ఆమె పలుమార్లు జిల్లాను సందర్శించి స్వయంగా శిక్షణ ఏర్పాట్లు, శిక్షణ జరుగుతున్న తీరును పరిశీలిస్తున్నారు. శిక్షణతో పాటు బడిబాట, యూనిఫారం, పాఠ్య పుస్తకాల సరఫరా, పాఠశాల అనుబంధ అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలలో మౌలిక వసతులు, ఉపాధ్యాయ సిబ్బంది వివరాలు వంటి అంశాలపై దృష్టి సారించారు. ఉపాధ్యాయులు సైతం శిక్షణ ఆవశ్యకత ను గుర్తించి పూర్తిస్థాయిలో కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఫలితంగా జిల్లాలో కొనసాగుతున్న శిక్షణా కార్యక్రమం రాష్ట్ర అధికారులు, పరిశీలకుల ప్రశంసలు పొందింది. శిక్షణా కార్యక్రమాన్ని ఏఎంఓ కేశవపట్నం రవికుమార్ సమన్వయకర్తగా వ్యవహరిస్తుండగా సిఎంఓ యలగందుల రాజశేఖర్, ప్లానింగ్ కో–ఆర్డినేటర్ చుంచు రామకృష్ణ సహకరిస్తున్నారు.



**వైవిధ్యంగా శిక్షణ :** గత ఆనవాయితీకి భిన్నంగా ఈ సారి శిక్షణలో ఉపాధ్యాయులకు ఏయే అంశాలలో ప్రత్యేక శిక్షణ అవసరమో భావించి అటువంటి నిపుణులను గుర్తించి వారితో శిక్షణ ఇప్పిస్తున్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న దృష్ట్యా పోలీస్ శాఖ సైబర్ క్రైమ్ ఏసిపి వంశి కళాధర్ ఇతర అధికారులు సైబర్ నేరాలు, మహిళల అక్రమ రవాణా తదితర అంశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ నిచ్చారు. అన్ని సబ్జెక్ట్ ల స్కూల్ అసిస్టెంట్లు2,774, మండల రిసోర్స్ పర్సన్లు168, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు185, స్పెషల్ ఎడ్యుకేటర్స్ 32, ఐఇఆర్ పి లు 30 మంది మొత్తంగా జిల్లాస్థాయిలో 3,189 మంది, మండల స్థాయిలో ఎస్.జి.టి.లు 2087 మంది పాల్గొంటున్నారు.

**లక్ష్యాలను సాధిస్తాం :** సామినేని సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖాధికారి, ఖమ్మం"ఏటా పడిపోతున్న విద్యార్థుల సంఖ్యను పెంచటం, మరింత నాణ్యమైన విద్యను అందించటం మా లక్ష్యం. దీనిలో ఎదురయ్యే సవాళ్ళను అధిగమిస్తాం. ఈ నెల ప్రారంభంలో ఉన్నతాధికారులు 3 రోజులపాటు డిఈఓ లకు ఇచ్చిన శిక్షణలో ఇదే అంశాలను నొక్కి చెప్పారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం తగిన ప్రణాళికలు, నిధులు ఇచ్చి అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేస్తోందన్నారు."

**అమలు చేస్తేనే సార్ధకత :** కేశవపట్నం రవికుమార్, అకడమిక్ మానిటరింగ్ అధికారి

"జిల్లాస్థాయిలో 2 విడతలతో పాటు మండల స్థాయి శిక్షణలు విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఎంఈఓలు, రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు.



# క్యాన్సర్ వైద్య పరిశోధనలో తెల్దారుపల్లి వాసికి డాక్టరేట్..

## తండ్రి బాటలో తనయుడు కన్నెగంటి ప్రవీణ్ కుమార్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 25 (అక్షరంన్యూస్)**

గత నాలుగు సంవత్సరాలుగా కెమిస్ట్రీ విభాగంలో క్యాన్సర్ వైద్యంలో వాడే మందుల కెమికల్ కాంబినేషన్స్ పై కన్నెకంటి ప్రవీణ్ కుమార్ చేసిన పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందాయి. ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందిన కన్నెకంటి ప్రవీణ్ కుమార్ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ హైదరాబాద్ లో రసాయనశాస్త్ర విభాగంలో "డిజైన్ అండ్ సింతసిస్ ఆఫ్ న్యూ ఇమిడజోల్ డెరివేటివ్స్ యాస్ యాంటి క్యాన్సర్ ఏజెంట్స్" అనే అంశంపై చేసిన పరిశోధనలు ఉత్తమ ఫలితాలు అందించడంతో ఈ నెల 22న హైదరాబాద్ లో డాక్టరేట్ అందుకున్నాడు. ప్రొఫెసర్ టి.నర్సింహస్వామి పర్యవేక్షణలో హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ సైన్సెస్( ఐఐసిటి), సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయాలజి (సిసియంబి) సహకారంతో తాను చేసిన పరిశోధనల ఫలితాలను అత్యంత ప్రతిష్టాత్మకమైన జర్నల్ ఆఫ్ మాలిక్యులార్ స్ట్రక్చర్ (ఎల్సియర్)సైన్స్ మ్యాగ్జైన్ లో వెల్లడించగా ఉత్తమ పరిశోధనగా ప్రశంసలు పొందింది. క్యాన్సర్ వ్యాధి ట్రీట్మెంట్ లో వాడే మందులపై తాను చేసిన ప్రయోగాల ఆధారంగా తయారుచేసే మందులవలన క్యాన్సర్ వ్యాధిని సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చునని శాస్త్రీయంగా నిరూపించాడు. క్యాన్సర్ వైద్యంలో ప్రస్తుతం వాడుతున్న మందులలో వాడే రసాయనాల కాంబినేషన్స్ కంటే తాను సూచించిన రసాయనాల మిశ్రమాన్ని తగు మోతాదుల్లో వాడితే క్యాన్సర్ వ్యాధిని సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చునని శాస్త్రీయంగా నిరూపించినట్లు ప్రవీణ్ ఈ సందర్భంగా తెలిపాడు.'యాంటి ప్రోస్టేట్ క్యాన్సర్','హ్యూమన్ లంగ్ క్యాన్సర్',బ్రెస్ట్ క్యాన్సర్ పై పరిశోధనా పత్రాలు అత్యంత ప్రామాణికంగా వెలువరించినట్లు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శంకర్ లింగం, చైర్మన్ పురుషోత్తమ రెడ్డి వెల్లడించారు. ప్రవీణ్ కుమార్ ప్రాథమిక విద్యను సాంఘిక సంక్షేమ గురుకులంలో చదవడం గమనార్హం. అంతర్జాతీయ స్థాయిలో సంక్షేమ గురుకులాల సత్తా చాటడం అభినందనీయమని తెలంగాణ గురుకుల ఆల్ రెసిడెన్సియల్ ఎంప్లాఈస్ అసోసియేషన్ మల్టీజోనల్ అధ్యక్షుడు ఐనాల సైదులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ.. తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల, దమ్మపేటలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న డాక్టర్ కన్నెకంటి వెంకటేశ్వర్లు తన ఇద్దరు పిల్లలు (ప్రవీణ్ కుమార్, ప్రతిభ)లను గురుకులాల్లోనే చదివించి ఆదర్శంగా నిలిచారన్నారు. కూతురు కన్నెకంటి ప్రతిభ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆప్తమాలజి లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి పారా ఆప్తాల్మిక్ మెడికల్ ఆఫీసర్ ఉద్యోగం సాధించగా





కొడుకు ప్రవీణ్ కుమార్ కెమిస్ట్రీలో డాక్టరేట్ సాధించి నేటి గురుకుల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఉద్యోగం చేస్తూ ఎకనమిక్స్ లో డాక్టరేట్ సాధించి తన గ్రామంలోని తోటివారికి స్ఫూర్తినిచ్చిన కన్నెకంటి వెంకటేశ్వర్లు తన ఇద్దరు పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ ను పలువురు గురుకుల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఐనాల సైదులు, దూలం యల్లయ్య, శ్రీనివాసులు, ఉషారత్నం, యల్.ఉపేందర్, మిరియాల ధర్మారావు, మధన్ లాల్, నాగరాజు, రామారావు, ఐ.భగవత్, మేళ్ళచెర్వు జానకి, సౌగంధి యసస్విని, సాయిలిఖిత, ప్రతిభ, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం జోలికొస్తే నారీమణుల సత్తా చూపిస్తాం...

## ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనం...

**ఉగ్రవాదులకు చుక్కలు చూపించిన భారత ఆర్మీ..**

**శాల్యూట్ కల్నల్ సోఫియా, కమాండ్ వ్యోమికా సింగ్..**

**ఆపరేషన్ సిందూర్ విజయవంతం పట్ల మహిళల హర్షం..**

**జవాన్లు, దేశ ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతూ సిందూర్ యాత్ర..**

**వేలాదిగా తరలివచ్చిన జిల్లా ఆడపడుచులు..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 25 (అక్షరంన్యూస్)**

భారతదేశంలో 26మంది మహిళల సిందూరాన్ని తుడిచి పైశాచిక ఆనందాన్ని పొందిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ పేరుతో ఇదే దేశ నారీమణులు, ఆర్మీ అధికారులు కల్నల్ సోఫియా, కమాండ్ వ్యోమికా సింగ్‌ల రూపంలో చుక్కలు చూపించారని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా ఖమ్మం నగరంలో మహిళల ఆధ్వర్యంలో సిందూర్ యాత్రను బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న మహిళలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ పహల్గాంలో పురుషులను తమ భార్యల ముందే అతి కిరాతంగా హతమార్చి వారి సిందూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు భారత ప్రధాని నరేంద్ర మోడీ తగిన గుణపాఠం చెప్పారని, నారీమణుల నేతృత్వంలో ఆపరేషన్ సిందూర్‌ను ఏర్పాటు చేసి ఉగ్రమూకలకు, పాకిస్తాన్‌కు తగిన శాస్తి చేశారని అన్నారు. ఇకపై దేశం జోలికొస్తే చావు తప్పదు అనేలా ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు నాయకత్వం వహించిన కల్నల్ సోఫియా, కమాండ్ వ్యోమికా సింగ్‌లతో పాటు ఆపరేషన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ హిందువులా,






ముస్లింలా అని నిర్ధారించుకొని మరీ 26మందిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు ఆర్మీ అధికారులు తగిన శాస్తి చేశారని ఎద్దేవా చేశారు. ఇకపై దేశం జోలికి, మహిళల సిందూరం జోలికి రావాలంటేనే చుట్టు పక్కదేశాలు గజగజ వణికిపోయే పరిస్థితి ఆపరేషన్ సిందూర్‌తో సాధ్యమైందని ధీమా వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం అహర్నిషలూ ప్రాణాలను ఫలంగా పెట్టి ప్రజలను కాపాడుతున్న జవాన్లకు దేశ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని, జాతీయవాదాన్ని బలంగా వినిపించడమే ఆర్మీకి మనమిచ్చే మద్దతు అన్నారు. దేశ ఆర్మీకి మహిళాలోకంతో పాటు, ప్రతి ఒక్కరూ మద్ధతు తెలపాలని ఈ సందర్భంగా కోరారు. 26వ తేదీన వైరా పట్టణంలో తిరంగ యాత్ర జరుగుతుందని, జాతీయవాదులు అధిక సంఖ్యలో హాజరై జవాన్లకు మద్ధతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ సన్నే ఉదయ్ ప్రతాప్, బండారు నరేష్, నకరికంటి వీరభద్రం, విజయ రెడ్డి, దొడ్డ అరుణ, పమ్మి అనిత, నీరుకొండ ఉశా రాణి, శ్రీరామనేని మణి, మంద సరస్వతి, రజినీ రెడ్డి, సురేఖ, కనగంటి నాగమణి, దార్ల మల్లేశ్వరి, శిరీష తదితరులు పాల్గొన్నారు.




# బ్యాంకుల్లో నగదు కొరత పెరుగుతోంది..!
# రుణాలతో పోలిస్తే తగ్గుతున్న డిపాజిట్లు..!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) రెండుసార్లు వడ్డీ రేట్లను 0.50 శాతం తగ్గించింది. ఆ తర్వాత నుంచి బ్యాంకులు డిపాజిట్ రంగంలో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. 2024-25 బ్యాంకుల ఆర్థిక ఫలితాల ప్రకారం.. రుణాలతో పోలిస్తే డిపాజిట్లు బాగా తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం బ్యాంకుల వద్ద పుష్కలంగా నగదు ఉన్నది. కాబట్టి ఈ కొరతతో ఎలాంటి సమస్య లేదు. కానీ, భవిష్యత్తులో బ్యాంకులు నగదు కొరతను ఎదుర్కొనే అవకాశం ఉన్నది. డిపాజిట్లు, రుణాల మధ్య అంతరం చాలా కాలంగా రూ.45-50 లక్షల కోట్ల వద్ద స్థిరంగా ఉందని ఆర్‌బీఐ డేటా పేర్కొంటున్నది. ఏప్రిల్ 18తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు మొత్తం డిపాజిట్లు రూ.228.60 లక్షల కోట్లు కాగా.. రుణాలు రూ.181.86 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏప్రిల్ 4న ఇది వరుసగా డిపాజిట్లు రూ.231.14 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు రూ.184 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. మార్చి 21తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు రూ.225.74 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు రూ.182.43 లక్షల కోట్లుగా ఉన్నాయి. జనవరి 24తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు 221.28 లక్షల కోట్లు కాగా.. రుణాలు 178.74 లక్షల కోట్లుగా ఉన్నాయి. జనవరి 10 నాటికి డిపాజిట్లు 221.50 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు 178 లక్షల కోట్లుగా ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 27తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు 220.63 లక్షల కోట్లు కాగా.. రుణాలు 177.42 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇక డిసెంబర్ నుంచి ఆర్‌బీఐ బ్యాంకుల్లో 8.57 లక్షల కోట్లు అందుబాటులో ఉంచింది. ఇక బ్యాంకుల వారీగా రుణాల పెరుగుదల, డిపాజిట్లను పరిశీలిస్తే.. ఎస్‌బీఐలో డిపాజిట్లు 9.47శాతం.. రుణాలు 12.03శాతం పెరిగాయి. కెనరా బ్యాంకులో డిపాజిట్లు 11శాతం.. రుణాలు 11.74శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడాలో డిపాజిట్లు 10.30శాతం, రుణాలు 12.80శాతం.. యూకో బ్యాంక్‌లో రుణాలు 11.56శాతం, రుణాలు 17.72శాతం.. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో డిపాజిట్లు 9.11శాతం, రుణాలు 14.15శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో రుణాలు 13.44శాతం, రుణాలు 17.76శాతం, ఇండియన్ బ్యాంక్‌లో డిపాజిట్లు 7శాతం, రుణాలు 10శాతం, సెంట్రల్ బ్యాంక్‌లో డిపాజిట్లు 7.19శాతం, రుణాలు 15.24శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 10.56శాతం, రుణాలు 13.74శాతంగా ఉన్నాయి.

# బిజినెస్

## దేశీయ సూచీలకు భారీ నష్టాలు ..
## 640 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్



అమెరికా అప్పులపై అంతర్జాతీయంగా ఆందోళన నెలకొనడం, బాండ్ ఈల్డ్స్ పెరగడం వంటి కారణాలతో అంతర్జాతీయ మార్కెట్లు నష్టాల బాట పట్టాయి. ఆ ప్రభావం దేశీయ సూచీల మీద కూడా బలంగా పడింది. దీంతో బుధవారం భారీగా లాభపడిన సూచీలు గురువారం నష్టాలను మూటగట్టుకున్నాయి. మరోవైపు విదేశీ మదుపర్లు అమ్మకాలకు దిగడం కూడా నెగిటివ్‌గా మారుతోంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలను మూటగట్టుకున్నాయి. బుధవారం ముగింపు ( 81, 596)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 200 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఒక దశలో 100 పాయింట్లకు పైగా నష్టపోయి 80, 489 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. అయితే చివర్లో కాస్తంత కొనుగోళ్ల మద్దతు దొరకడంతో కోలుకుంది. చివరకు 644 పాయింట్ల నష్టంతో 80, 951వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 203 పాయింట్ల నష్టంతో 24, 609 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో సోలార్ ఇండస్ట్రీస్, పీబీ ఫిన్‌టెక్, ఆస్ట్రాల్ లిమిటెడ్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కోల్గేట్, పిరామిల్ ఎంటర్‌ప్రైజెస్, బీఎస్ఈ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 294 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 133 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86గా ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## పిల్లలకు ప్లాస్టిక్ సీసాతో పాలు పడుతున్నారా..? వెంటనే ఆపకపోతే తీవ్ర సమస్యలు తప్పవని నిపుణుల హెచ్చరిక..!



సాధారణంగా ఇంట్లో పిల్లలకు పాలు తాగించేందుకు ప్లాస్టిక్ బాటిల్స్‌ను వాడుతుంటారు. వాటితో నష్టాలుంటాయని తెలిసినా.. చాలామంది ప్లాస్టిక్ బాటిల్స్‌ని వాడుతున్నారు. మహిళలు బాటిల్స్ వేడి నీటితో కడుతూ మళ్లీ మళ్లీ వాడుతూ వస్తుంటారు. అయితే, ఇలా ప్లాస్టిక్ బాటిల్స్‌ని వాడడం వల్ల చిన్నారులకు హాని కలుగుతుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం పిల్లల ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చాలాకాలంగా చెబుతూ వస్తున్నారు. అయినా చాలామంది ఈ సూచనను పెడచెవిన పెడుతున్నారు. ఈ సీసాల వాడకంతో శరీరంలో మైక్రోప్లాస్టిక్ పరిమాణం పెరగడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో ఆరోగ్య నిపుణులు పిల్లల్లో ఐక్యూ స్థాయిని ప్రభావితం చేస్తున్నట్లుగా గుర్తించారు. బాటిల్‌ను క్రమం తప్పకుండా.. సరిగా శుభ్రం చేయకపోతే ఆరోగ్యాన్ని సైతం ప్రభావిస్తుం చేస్తుందని.. పిల్లలో ఇన్ఫెక్షన్స్ వచ్చే ప్రమాదం ఉందని.. అలాగే పలు రకాలుగా ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని తెలిపారు. స్వీడన్‌లోని కార్ల్‌స్టాడ్ విశ్వవిద్యాలయంలోని పబ్లిక్ హెల్త్ సెన్సెస్ ప్రొఫెసర్ గుస్టాఫ్ బోర్న్‌హాగ్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసేందుకు ఉపయోగించే బిస్ఫెనాల్ ఎఫ్ అనే రసాయనం శరీరంలో అనేక మార్పులు కారణమవుతుందన్నారు. పిల్లల్లో మానసిక సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందని చెప్పారు. ఈ రసాయనాలు నాడీ సంబంధిత అభివృద్ధికి ముఖ్యమైన జన్యువులలో మార్పులకు కారణమవుతాయని అధ్యయనాలు గుర్తించాయి. పిండం దశలో రసాయనం బారినపడడం వల్ల ఏడు సంవత్సరాల వయసులోనే పిల్లల ఐక్యూ స్థాయి తగ్గుతుందని తేలింది. ప్రొఫెసర్ కార్ల్ గుస్టాఫ్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ బాటిల్‌ను శుభ్రం చేయడానికి వేడి నీటిలో ఉంచినా లేదంటే ఎండలో పెడితే.. ఉష్ణోగ్రతల కారణంగా ప్లాస్టిక్‌లో ఉన్న రసాయనాలు లోపల ఉన్న పాలను మరింత కలుషితం చేస్తాయని చెప్పారు. ప్లాస్టిక్ బాటిల్ వేడి అయిన సందర్భంలో.. రసాయనాలు వేగంగా కరిగి కలిసిపోతాయి. పాలైనా.. మరే పానియాల ద్వారా మైక్రోప్లాస్టిక్స్, ప్రమాదకరమైన రసాయనాలు పిల్లల శరీరంలోకి వెళ్లడం హానికరమన్నారు. ఇదిలా ఉండగా.. ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీలో 100 మంది శిశువులపై ఇటీవల నిర్వహించిన పరిశోధనలో.. ప్లాస్టిక్ బాటిల్స్‌తో పాలు తాగే పిల్లలు భవిష్యత్తులో ఐక్యూ సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉందని గుర్తించారు. వైద్య కళాశాల పీడియాట్రిక్స్ విభాగం అధిపతి, పరిశోధనా బృందం గైడ్ డాక్టర్ ఓంశంకర్ చౌరాసియా మాట్లాడుతూ తల్లిపాలు ఇచ్చే వారితో పోలిస్తే సీసాలు, పాలు తాగే పిల్లలలో ఐక్యూ స్థాయి ఎనిమిది నుంచి పది పాయింట్లు తక్కువగా ఉందన్నారు. అలాంటి పిల్లల్లో ఊభకాయం వచ్చే ప్రమాదం సైతం ఉందని హెచ్చరించారు. భవిష్యత్‌లో అనేక రకాల వ్యాధులు పెరిగే ప్రమాదం ఉంటుందన్నారు. పిల్లలలో కడుపులో ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతుంది. పాల సీసాలను శుభ్రం చేయకపోవడం వల్ల పాల సీసాలో బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దాంతో క్లీన్ చేయకుండా అలాగే పాలు తాగిస్తే పిల్లల కడుపులోకి వెళ్లి వ్యాధులు కలిగించే అవకాశం ఉంటుంది. దాంతో పిల్లలు ఈకొలి, సాల్మొనెల్లా, స్ట్రెప్ కోకస్ తదితర బ్యాక్టీరియాలో బారినపడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పిల్లలకు సీసాకు బదులుగా చెంచాతో పాలు తాగించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## మసాలా వంటకాల్లో వాడే బిర్యానీ ఆకులు..

బిర్యానీ లేదా మసాలా వంటకాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. ఈ వంటకాలను తినేందుకు చాలా మంది ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తుంటారు. అయితే ఈ వంటల్లో బిర్యానీ ఆకులను వేస్తారు. అందువల్లే ఆయా వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. బిర్యానీ ఆకులు కేవలం రుచి, వాసనను అందించడమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తాయి. ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలోనూ ఈ ఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులనే తేజ్ పత్తా అని కూడా పిలుస్తారు. ఈ చెట్లను మన ఇంటి పెరట్లో లేదా ఇంటి ముందు కూడా పెంచుకోవచ్చు. బిర్యానీ ఆకులతో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. పలు అనారోగ్య సమస్యలను నయం చేయడంలో ఈ ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

జీర్ణ సమస్యలకు చెక్..బిర్యానీ ఆకును ఒకదాన్ని తీసుకుని దాన్ని నీటిలో వేసి మరిగించాలి. అనంతరం ఆ నీళ్లు గోరు వెచ్చగా ఉండగా వడకట్టి అందులో కాస్త నిమ్మరసం, తేనెను రుచి కోసం కలిపి తాగేయాలి. ఈ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగవచ్చు. రోజూ మీరు తాగే టీ, కాఫీలకు బదులుగా ఈ నీళ్లను తాగుతుంటే ఎన్నో లాభాలు కలుగుతాయి. బిర్యానీ ఆకుల నీళ్లను తాగడం వల్ల జీర్ణవ్యవస్థలో పలు ఎంజైమ్‌లు యాక్టివేట్ అవుతాయి. ఇవి జీర్ణ క్రియను మెరుగు పరుస్తాయి. అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలను తగ్గిస్తాయి. బిర్యానీ ఆకుల్లో యూజినాల్, మైరిసీన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. కనుక బిర్యానీ ఆకుల నీళ్లను తాగుతుంటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆర్థరైటిస్, కండరాల నొప్పులు తగ్గుతాయి.

షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు.. బిర్యానీ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బిర్యానీ ఆకుల నీళ్లను తాగితే శరీరంలో గ్లూకోజ్ మెటబాలిజం పెరుగుతుంది. ఇన్సులిన్‌ను శరీరం సరిగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. బిర్యానీ ఆకుల్లో లైనలూల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. రాత్రి పూట బిర్యానీ ఆకుల నీళ్లను తాగితే మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

దగ్గు, జలుబు తగ్గేందుకు.. బిర్యానీ ఆకుల నీళ్లను తాగితే శ్వాసకోశ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దీని వల్ల దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం లభిస్తుంది. బిర్యానీ ఆకుల నీళ్లు బాగా వేడిగా ఉన్నప్పుడు అందులో కాస్త జండూబామ్‌ను వేసి ఆవిరి పడుతుంటే సమస్య మరింత త్వరగా తగ్గిపోతుంది. గుండె ఆరోగ్యానికి కూడా బిర్యానీ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. బీపీ సైతం తగ్గిపోతుంది. ఇలా బిర్యానీ ఆకుల నీళ్లను సేవించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



# అల్గునూర్ సీఓఈ ని బాలురకే కేటాయించి, బాలికలకు ప్రత్యేక సీఓఈని ఏర్పాటు చేయాలనీ మంత్రికి వినతి

### మంత్రి శ్రీధర్ బాబుకి వినతి

చొప్పదండి /కరీంనగర్, మే 25 (అక్షరం న్యూస్)

కరీంనగర్ పట్టణంలో మంత్రి వర్యులు శ్రీధర్ బాబు ని కలిసి, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల/కళాశాల కరీంనగర్(అలుగనూరు) (ప్రీమియర్ సీవోఈ కో ఏద్యుకేషన్) ని ఇదేవిధంగా కొనసాగించడం లేదా ఉత్తర తెలంగాణలోని దళిత వర్గాల విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా బాలురకు కేటాయించి, చింతకుంట బాలికల పాఠశాలను ప్రీమియర్ సీవఈ గా మార్చాలని తల్లిదండ్రులు అభ్యర్థించడం జరిగింది.

దివంగత ముఖ్యమంత్రి క్రీ,,శే వై.యస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వెనుకబడిన ప్రాంతంగా ఉన్నటువంటి ఉత్తర తెలంగాణ లోని దళిత నిరుపేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ప్రభుత్వ గురుకుల విద్యను అందజేయాలనే గొప్ప సంకల్పంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక జీవోతో (జీవో ఎమ్ఎస్ నంబర్ 78, తేదీ : 13-10-2006) న ఏర్పాటు చేయబడిన సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల కళాశాల అలుగునూరు (సీవొఈ) కరీంనగర్ పాఠశాల అని.జీవో ఎమ్ఎస్ నంబర్ 78 తేదీ: 13-10-2006 ఉత్తర్వులలో పేర్కొనబడిన విషయమేమనగా, 2006-2007 విద్యా సంవత్సరం నుండి ఎంసెట్, ఐఐటీ లు, ఎన్ఐటీ లు,ఐఐఐటి లు, వైద్య కళాశాలలలో ప్రవేశానికి 8వ తరగతి నుండి 2 సంవత్సరాల ఇంటర్మీడియట్ వరకు ప్రతిభావంతులైన ఎస్సీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించడానికి ప్రభుత్వం ఈ అత్యుత్తమ విద్యాసంస్థను ఇంగ్లీష్ మాధ్యమంలో ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి కి తెలియజేశారు.




నిరుపేద, గ్రామీణ దళిత వర్గాల విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను చేరువ చేయడానికి కరీంనగర్ సీవోఈ ని స్థాపించారు.

ఈ విద్యా సంస్థ స్థాపించబడిన నాటి నుండి నేటి వరకు అద్భుత ఫలితాలను సాధిస్తూ రాష్ట్రానికే తలమానికంగా నిలిచింది, రాష్ట్ర నలుమూలల నుండి ఈ విద్యాసంస్థలో చదువుకోవడానికి బాలబాలికలు ఎంతో ఆసక్తి చూపుతారు, మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలలోని విద్యార్థులకు కరీంనగర్ సి.ఓ.ఈ అద్భుత అవకాశంగా మారింది అంతేకాకుండా జాతీయ స్థాయిలో పోటీని తట్టుకునేలా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉత్తర తెలంగాణలోని విద్యార్థులకు ఏకైక అవకాశంగా ఈ పాఠశాల ఉండేది, కానీ అద్భుత ఫలితాలను సాధిస్తూ తెలంగాణ రాష్ట్రానికి ప్రతిష్టను తీసుకొస్తున్న కరీంనగర్ సీఓఈ ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని, ఈ అలుగునూర్/కరీంనగర్ సి.ఓ.ఈ సాధించిన అద్భుత ఫలితాలను ఆదర్శంగా తీసుకునే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో మరికొన్ని పాఠశాలలను సి.ఓ.ఈ లుగా మార్చారని, అందులో భాగంగా ఏర్పడినదే గౌలిదొడ్డి సీ ఓఈ ఇలా సీ ఓ ఈ లకే మాతృ సంస్థ లాగా ఉన్నటువంటి కరీంనగర్/అలుగునూర్ సీఓయి ని నేడు నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయి. కావున తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కరీంనగర్ (అలుగునూరు ) ప్రతిభ కళాశాల (సి.ఓ.ఈ) ని కాపాడండి, భవిష్యత్ తరాలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థను బహుమతిగా ఇవ్వండని వేడుకున్నారు.

పై విషయాలన్నిటినీ సావధానంగా విన్న మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల “అపూర్వ” సమ్మేళనం





- 25 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహబంధం
- ప్రభుత్వ పాఠశాలలో 1999- 2000 పదవ తరగతి సిల్వర్ జూబ్లీ సమ్మేళనం

కరీంనగర్/ చిగురుమామిడి /మే 25 (అక్షరం న్యూస్)

ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజుల్లో చేసే అల్లర్లు మధురమైన క్షణాలు మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపిన పూర్వ విద్యార్థులు... వివరాల్లోకి వెళితే చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో 1999-2000 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాలలో నిర్వహించి కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు తాజా పరిస్థితులను, కుటుంబ వివరాలను సభా వేదికగా పంచుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత వారు వారి మిత్రులతో కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకుఈ కార్యక్రమానికి ఆహ్వానించి, శాలువాలు, కప్పి మెమొంట్ అందజేశారు. ఈ కార్యక్రమం లో గురువులు అంతయ్య, రమణయ్య, నారాయణ, రాములు, ముని ప్రసాద్, మరియు పూర్వ విద్యార్థులుపూర్వ విద్యార్థులు తాజామాజీ ఉపసర్పంచ్ తోట సతీష్ , సంపత్,ఆడెపు ఆంజనేయులు,,దుస్స లక్ష్మణ్,కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, చింతపూల సంపత్, బొమ్మగాని రాజశేఖర్ గౌడ్,బందేల శ్రీనివాస్,అప్పల వెంకటయ్య, చెప్పాల సంతోష్ కుమార్, మునిగంటి రమేష్,కనపర్తి నరేంద్ర చారి,బండి మల్లేశం, అల్లంకి సంతోష్,మడ్డి శ్రీనివాస్,తాటిపల్లి మంగ,వేముల స్వప్న,జరీనా, మంతెన సునీత,రహమత్, రజిత స్వప్న,శ్వేత,స్వరూప, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న ఆలయానికి భారీగా భక్తులు

ఓదెల/ పెద్దపల్లి మే25(అక్షరం న్యూస్) జిల్లాలోనే అతిపెద్ద పవిత్రమైన శైవ పుణ్యక్షేత్రం శ్రీ ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు వివిధ జిల్లాలను చల్లి భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు ఆదివారం కావడంతో ఉదయం నుండి దైవదర్శనానికి బార్లు తీరిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకొని పట్నాలు బోనాలు అభిషేకాలు అర్చనలు కోడెనుకట్టుట గండ దీపం బంగారు పోచమ్మ మదిన పోచమ్మ మొక్కులు చెల్లించుకున్నారు అదేవిధంగా కోరుకున్న వారికి కొంగుబంగారమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అంటే భక్తులకు ఎంతో నమ్మకం ఆపదలో ఉంటే మల్లన్న అని పిలిస్తే తనకున్న ఆపదలను తీరుస్తాడని ఒక గొప్ప నమ్మకంతో ఆలయానికి భక్తులు వివిధ రాష్ట్రాల నుండి కాకుండా అనేక గ్రామాల నుండి భారీ సంఖ్యలో వచ్చారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారు.



## నూతన వెల్డింగ్ వర్క్ షాప్‌ను ప్రారంభించిన వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 25 /వైరా (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో గల శాంతినగర్ నందు బానోత్ సక్రుచే నూతనంగా నెలకొల్పబడిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వెల్డింగ్ వర్క్స్ ను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ వారి వ్యాపారం అందరికీ అందుబాటులో ఉంటూ గణనీయమైన ప్రగతిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త కొమిరిశెట్టి శ్రీధర్ , మున్సిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు అప్పం సురేష్, లక్ష్మీ తిరుపతమ్మ వర్క్ షాప్ ప్రొప్రైటర్ బానోత్ సక్రు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సింగరేణి అధికారులతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమీక్ష సమావేశం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లిరామగుండం సింగరేణి సంస్థ అధికారులతో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అభివృద్ధి పనుల విషయంలో ఆదివారం సాయంత్రం ఇల్లందు గెస్ట్ హౌస్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణి సంస్థ జీఎం లలిత్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రధానంగా గోదావరిఖని పట్టణ చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు, ఇంటర్నల్ రోడ్లు, తాగునీటి కోసం రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ వాటర్ నిర్మాణ పనులు, జనగామ, బస్టాండ్ తదితర ప్రాంతాలలో రోడ్లు, లైటింగ్స్ విషయమై అధికారులతో ప్రస్తావించారు. అంతేకాకుండా మురుగు నీటిని శుభ్రం చేసే ఎస్టిపి ల నిర్మాణం విషయంలో పురోగతిపై చర్చించారు. గ్రామాల అభివృద్ధి, ప్రధాన రోడ్ల నిర్మాణపు పనుల గురించి ప్రస్తావించారు. అదేవిధంగా ముస్లింలకు సంబంధించిన కబ్రిస్తాన్ నిర్మాణ పనుల గురించి చర్చించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు.

## మైనార్టీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ సర్కార్ కృషి..ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 25 :

మైనార్టీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తుందని ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ అన్నారు, ఆదివారంజనగామ జిల్లా కేంద్రం నుండి పాలకుర్తికి వెళ్తున్న క్రమంలో జనగామలో ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ను టీపీసీసీ మైనారిటీ విభాగం వైస్ చైర్మన్, సీనియర్ నాయకులు,న్యాయవాది జమాల్ షరీఫ్ ఆయనను శాలువా తో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో దశల వారీగా లక్ష మంది మైనారిటీ యువకులకు ఆర్థికంగా చేయూత అందిం చనున్నట్లు ఆయన తెలిపారు, అనంతరం ఏక్మీనార్ మక్కా మసీదును సందర్శించి,అరబ్బీ విద్యార్థులతో ముచ్చటించారు .ఈ కార్యక్రమంలో మౌలానా, షాకీర్ సాబ్, మౌలానా అమానుల్లాహ్, మౌలానా ముఫ్తీ అన్సార్, అలీముద్దీన్, సాబీర్, ఖాజా, , నవీన్, అబ్దుల్ మన్నాను, రజి, నయీమ్ వాజహాట్, మజ్హూహార్, అంజాద్, బాలకృష్ణ, కమల్ ఉద్దీన్ పాల్గొన్నారు.

# సరిహద్దులు దాటుతున్న సన్నబియ్యం

**ఆదాయ వనరుగా రూపాయి కిలో పథకం**

**విషయం తెలిసినా పట్టించుకోని అధికారగణం**



హైదరాబాద్, ,మే25(అక్షరం న్యూస్)

బియ్యం పథకంపై ఆజమాయిషీ లేకపోవడం వల్ల చౌక బియ్యాన్ని తినడానికి బదులు అమ్ముకోవడానకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇది కొందరికి వనరుగా, మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యంతో హోటళ్లలో టిఫిన్లు తయారవు తున్నాయి. అలాగే సరిహద్దులు దాటి సన్నబియ్యంగా మారుతున్నాయి. పాలకుల దూరాలోచన లేని కారణంగా ఈ బియ్యం కేవలం వ్యాపార దృక్పథంతో సాగుతున్నాయి. సన్నబియ్యం రూపాయికే వస్తాయా అన్నది ఆలోచించడం లేదు. రాయితీ బియ్యం అక్రమ రవాణాను కొందరు వృత్తిగా మార్చుకున్నారు. తెలంగాణ జిల్లాలకు మహారాష్ట్ర అతి సమీపంలో ఉండటం, అక్కడ బియ్యం ధర అధికంగా ఉండటంతో పేదల ఆకలి తీర్చాల్సిన రాయితీ బియ్యాన్ని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. రైళ్లలో అక్రమ రవాణా జరుగుతున్నా, బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం నిత్యం జరుగుతున్నా అవకతవకలకు అడ్డుకట్ట పడడం లేదు. దీనిపై సమీక్షించి కఠినంగా వ్యవహరించడంతో పాటు కిలో రూపాయిని కనీసం ఐదు రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ మొత్తాన్ని రైతుల కు మద్దతు ధరలకు కేటాయిస్తే మరీ మంచిది. వేలకోట్లు దండగమారి పథకానికి ఖర్చు చేస్తున్నారు. ఎపి విడిపోయిన తరవాత కూడా ఇంకా ఈ పథకాన్ని అమలు చేస్తున్న తీరు కారణంగా అవినీతి పెరిగి పోతోంది. వేలకోట్లు ఈ పథకం కోసం ఖర్చవుతున్నా మళ్లీ సమీక్ష చేయలేక పోతున్నారు. ఎక్కడ ఓట్లు పోతాయో అన్న అభయం వెన్నాడుతున్నట్లుగా ఉంది. రేషన్ కార్డులు తగ్గించడమంటే పేదవారికి బియ్యం దక్కకుండా అడ్డుకోవడం కాదు. రేషన్ బియ్యం తినే ప్రతిఒక్కరికీ బియ్యం అందిస్తాం అంటూ ప్రజలు కట్టే పన్నులకు పాతరేస్తున్నారు. చౌకధరలకు తీసుకుని బయట అమ్ముకునే వారిని గుర్తించి తొలగించడం లేదు. కార్డులు తగ్గించకున్నా అక్రమాలపై దృష్టి పెట్టడం లేదు. పేదలకు బియ్యం అందించాలన్న సదుద్దేశ్యాన్ని ఎవరూ కాదనలేరు. కానీ రూపాయికే ఇవ్వాలనుకోవడం, అలా ఇచ్చిన బియ్యం అక్రమంగా తరలకుండా కఠినంగా చర్య తీసుకోకపోవమే ఆక్షేపణీయం.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

**పారిశుద్ధ్య నిర్వహణ ప్రథమ కర్తవ్యం**

**ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం**



హైదరాబాద్, ,మే25(అక్షరం న్యూస్)

వచ్చేది వర్షాకాలం. వర్షాకాలంఓనే సీజనల్ వ్యాధులు ఇబ్బంది పెడుతాయి. ఏటా ఇలాంటి సమ్యలు చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఇప్పటి నుంచే సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి. వర్షాకాల వ్యాధులపై చైతన్యం చేయాల్సి ఉంది. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. కరోనా మరోమారు భయపెడుతోంది. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలకు అలవాటు పడాలి. ఇది కొనసాగితే విషజ్వరాలు లేదా, అంటువ్యాధులు ప్రబలవని వైద్యనిపుణులు అంటున్నారు. ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. అయితే కరోనా పరిస్తితి కారణంగా ఇప్పుడు ప్రజలకు గుణపాఠం వచ్చిందనే చెప్పాలి. అయితే ఇది ఎంతకాలం అన్నది కూడా చూడాలి. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం మరో రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవు తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు.

# దుబారా పథకాలను సమీక్షించాలి !



హైదరాబాద్, మే25(అక్షరం న్యూస్)

ఈ మధ్య తెలుగు రాష్టాల్లో ముఖ్యమంత్రులు ఆదాయం పెంచడమెలా అన్న దానిపై అధికారులతో వరుస సమీక్షలు చేశారు. ఆదాయాలు తెచ్చిపెట్టే శాఖల్లో అలసత్వం లేకుండా చూడాలని, అవసరమైతే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించాలని సూచించారు. ఉన్న ఆదాయాలను ఎకాకెకిన డబుల్ కావాలని కోరుకుంటున్నారు. ఎందుకంటే వీరు ఓటు బ్యాంక్ కోసం అమలు చేస్తున్న పథకాలకు నిధులు కావాలి. చేసిన అప్పులకు వడ్డీలు కట్టాలి. ప్రస్తుతం ఇరు తెలుగు రాష్టాల్లో ఉన్న టాస్క్ ఇదే..రోడ్లు వేయడం, ఆస్పత్రులు కట్టడం, విద్యారంగానికి కేటాయింపులు పెంచడం,ఉద్యోగ ఖాళీలను పూర్తిగా భర్తీ చేయడం వంటివన్నీ తదుపరి ప్రాధాన్యంలో ఉన్నాయి. అప్పులకు వడ్డీలు కట్టడం, జీతాలు, పెన్షన్లు ఇవ్వడంతోనే ప్రభుత్వాల పనితీరు సరిపోతోంది. కొత్త పథకాలు. ఆలోచనలు లేకుండా పోతున్నాయి. దీనికంతటికీ గుదిబండ పథకాలు,పెన్షన్లే ప్రధాన కారణమని చెప్పుకోవాలి. అయితే ఆదాయం పెరగాలని చూస్తున్న ముఖ్యమంత్రులు ఖర్చులను తగ్గించుకోవడం, దుబారాలు తగ్గించడం, గుదిబండ పథకాలను పక్కన పెట్టడంపై ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్టాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం గుదిబండగా మారింది. ఇటీవల ఇంటింటికి బియ్యం సరఫరా పేరుతో జరిగిన దోపిడీకి ఎపి ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. ఇచ్చే రూపాయి బియ్యం కూడా వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీకి గత జగన్ ప్రభుత్వం చేపట్టగా దానిని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. గుడ్డిలో మెల్ల అన్నచందంగా ఇది కొంత ఆదా అయినట్లే భావించాలి. అలాగే దీనివల్ల లబ్దిపొందుతున్న వారిలో ఎంతమంది అర్హులో గుర్తించడం లేదు. గుడ్డిగా బియ్యం సరఫరా చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్టాల్లో కనీసం సగం కార్డుదారులు అనర్హులని ఏ గ్రామం వెళ్లినా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిని ఏరివేస్తే సగం భారం తప్పుతుంది. కానీ ఓట్లతో ఇమిడివున్న పథకం కావడంతో పాలకులు దీనిజోలికి పోవడం లేదు. పేదలకు పట్టెడన్నంపెట్టాల్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆరామారావు 1983 ఉగాది రోజు ప్రారంభంచారు. పేదలకు అన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉమ్మడి ఎపిలో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు 42 ఏళ్ల కిందటి మాట. కానీ ఇప్పుడు అదే బియ్యం ధర 40 నుంచి 50కిచేరింది. కానీ ఉభయ తెలుగు రాష్టాల్లో కిలో రూపాయకే బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని అమ్ముకోవడం, వ్యాపారం చేసుకోవడం అన్నది జరుగుతోంది. చాలామంది హోటళ్లకు అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దాదాపు 26రూపాయలకు పైగానే సబ్సిడీ ఇస్తోంది. ఇలా ఖర్చుతో కూడుకున్న పథకం అమలు చేయడం ఎంతవరకు న్యాయం. ప్రజల డబ్బును దుబారా చేస్తున్న ఈ పథకం విధానాన్ని సమీక్షించాలి. ఆదాయ పథకాలపై కాకుండా దుబారా పథకాలపైనా సమీక్షిస్తే నిజాయితీ తెలుస్తుంది. పక్కదారి పడుతున్న పథకంపై కన్నేయాల్సిందే. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించ కుంటే తెలుగు రాష్టాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల జేబులు నింపుతోంది. సిబ్బంది కొరత, కొరవడిన తనిఖీలకు ప్రజల అమాయకత్వం జత కలవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. బియ్యం అక్రమ రవాణా చేయడం నిత్యకృత్యంగా మారినా అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి ప్రేక్షక పాత్రకు

పరిమితమవు తున్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే కనీసం ఓ వేయికోట్లు నెలకు ఆదా అవుతాయని ప్రజలు కూడా అంటున్నారు. కొందరు డీలర్లు కార్డులను తమ వద్దే ఉంచుకొని బియ్యాన్ని స్వాహా చేస్తూ రాష్టాలను దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమాయక ప్రజలు చేసేది లేక ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందచేయాలన్న లక్ష్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారు. ఆనాడది సంచలన నిర్ణయంగా నిలిచింది. ఆ తరవాత చంద్రబాబు సిఎం అయ్యాక దానిని ఐదు రూపాయలకు పెంచారు. దీంతో కొంత దుబారా తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కిలో రెండు రూపాయలకు చేశారు. ఇలా చేయడం వల్ల కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు దాగి ఉన్నాయి. దీనిని కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కిలో రూపాయికే మార్చడం ద్వారా దుబారాకు తెరలేపారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల ఏదో ఘనకార్యం చేశామని గొప్పగా ప్రకటించుకున్నారు. తెలంగాణలో మరో అడుగు ముందుకేసి ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. పేదవారి ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశామని మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నారు.

రూపాయికి కొత-----÷ఖర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. చంద్రబాబు మరో అడుగు ముందుకు వేసి దీనిని కూడా నగదు బదిలీగా మార్చాలని చూస్తున్నారు. అంటే నేరుగా డబ్బులు పందేరం చేయడమన్న మాట. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఓట్ల కోసం ఎంతకైనా తెగిస్తారనడానికి ఈ ఒక్క పథకం చాలు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. ఆదాయాలు తెచ్చే శాఖలపై కాదు..ఆదాయాలు పోతున్న శాఖలపైనా సమీక్షించాలి. కిలో బియ్యం పథకంతో పాటు, పేదలకు ఇస్తున్న పెన్షన్లు తదితర పథకాలను కూడా సమీక్షించాలి. ఖచ్చితంగా నిరుపేదలకే పథకాలు అమలయ్యేలా చూడాలి.

# మృగాళ్లను బహిరంగంగా ఉరితీయాలి

**చిన్నారులపై అత్యాచారాలను తీవ్రంగా పరిగణించాలి**

**కఠినంగా శిక్షలు వేస్తేనే...నేరాలు తగ్గుతాయన్న భావన**

హైదరాబాద్, ,మే25(అక్షరం న్యూస్)

కఠిన చర్యలు తీసుకోక పోవడం, సకాలంలో శిక్షలు పడకపోవడం వంటి కారణాల వల్ల లైంగిక వేధింపులు, ప్రేమదాడులు, అత్యాచారాలు ఆగడం లేదు. మృగాళ్ళు విజృంభిస్తూనే ఉన్నారు. అత్యాచార ఘటనలు సాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటున్నా రోజూ ఎక్కో ఒకచోట ఘటనలు తారసపడుతున్నాయి. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కారణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. మరీ ముఖ్యంగా చిన్నారులను కూడా ఈ రాక్షసులు వదిలి పెట్టడం లేదు. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. పటిష్ట చట్టం తీసుకుని రావడం నిజంగా అభినందనీయం అనుకున్న వారు కూడా ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ కఠిన చట్టాన్ని తీసుకుని వచ్చి అమలు చేయాల్సిఉంది. కడప జిల్లాలో నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేయడం కలకలం రేపింది. దీనిని బట్టి మృగాళ్లలో కించిత్ భయం కూడా కనిపించడం లేదు. కిరాతకుడని ఎన్‌కౌంటర్ చేయడమని ప్రజలాంతా నిలదీసారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు వంటి అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా చట్టాన్ని రూపొందించాలి. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకొని రావాలి. ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్ధారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21రోజుల్లో తీర్పు వచ్చేలా చట్టాలను కఠినం చేయాలి. కానీ ఇటీవలి ఘటనలు మృగాళ్లలో భయాన్ని కలిగించడం లేదని తెలిస్తోంది. ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరకారించందనో లేక తనను ప్రేమించడం లేదనో లేకపోతే..ఒంటరి అమ్మాయిలను లేదా మహిళలను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. రేప్‌లు చేయడం, హత్యలు చేయడం చాలా సులువైన పనిగా చూస్తున్నారు. ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలి. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా చట్టాన్ని రూపొందించారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్‌లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలి. నిజానికి ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది. అయితే చట్టాలు ఎన్ని ఉన్నా ప్రజల్లో మార్పులు మాత్రం రావడం లేదు. దుండగులను కఠినంగా అణచివేస్తే తప్ప మహిళలకు రక్షణ ఉండదని తేలిపోయింది. కఠినంగా అణచివేత చర్యలకు ఉపక్రమించాలన్ని సర్వత్రా విజ్ఞప్తులు వస్తున్నాయి. చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడే వారిని బహిరంగ ఉరితీసే విధానం రావాలి.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఓదెల/ పెద్దపల్లి మే25(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన 2008 మరియు 09 సంవత్సరములు పదవ తరగతి పూర్తి చేసిన స్నేహితులు కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా తనతో చదువుకున్న పూర్వ విద్యార్థులు కృపాకర్ రాజేష్ మృతి చెందడంతో మృతి చెందిన స్నేహితులకు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం గురువులను అభినందిస్తూ ఘనంగా సన్మానించుకున్నారు ఒకరినొకరు పలకరించుకొని ఆత్మీయత పంచుకొని కష్టసుఖాలు తెలుసుకున్నారు అందరం ఒకే జట్టుగా ఉండి ఎవరికి ఏ ఆపతి వచ్చినా మనమంతా సమిష్టిగా ఉండి అండగా ఉండాలని తెలియజేసుకున్నారు.



## ఓజీ రిలీజ్ డేట్ వచ్చేసింది..

**ఇక ఫ్యాన్స్‌ను ఆపడం కష్టమే**




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ రెండేండ్ల విరామం తర్వాత వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమయ్యాడు. ఇప్పటికే హరిహరవీర మల్లు సినిమా షూటింగ్ పూర్తవగా మరో 20 రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలాఉండగానే రీసెంట్‌గా సుజిత్ సినిమా ఓజీ షూటింగ్‌కు కూడా సమయం కేటాయించిన పవన్ ఇప్పుడా సినిమా పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నాడు. ఈ చిత్రం అనంతరం హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ మూవీని సైతం ముగించనున్నాడు.

అయితే తాజాగా.. ఓజీ మూవీ గురించి మేకర్స్ ఓ అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమాను ముందు నుంచి అనుకున్న ప్రకారమే సెప్టెంబర్25న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నట్లు ప్రకటించారు. ఈ వార్త ఇప్పుడు పవన్ (%ఝఖఝఅ ఖుశ్రీఝఅ%) ఫ్యాన్స్‌ను ఫుల్ జోష్ ఇవ్వగా వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఇప్పటికే హరిహరవీరమల్లు సినిమా రిలీజ్ నేపథ్యంలో సోషల్ మీడియాలో తెగ హడావుడి చేస్తున్న వీరికి ఇప్పుడు ఓజీ రిలీజ్ డేట్ కూడా వచ్చేయడంతో పవన్ ఫ్యాన్స్‌ను ఇపట్లో ఆపడం కష్టమే అనేలా పరిస్థితి ఉంది. హరిహర వీరమల్లులో నిధి ఆగర్వాల్ , ఓజీలో ప్రియాంకా మోహన్ ఉస్తాద్ భగత్ సింగ్‌లో శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. ఇదిలాఉంటే.. బాలకృష్ణ, బోయపాటి కాంబోల వస్తున్న అఖండ2 విడుదల తేదీ సెప్టెంబర్25 అని సినిమా షూటింగ్ మొదటి రోజే ప్రకటించి ఉండడం గమనార్హం. దీంతో ఇప్పుడు ఈ రెండు చిత్రాల రిలీజ్‌లు విషయంలో ఎవరు వెనుకకు తగ్గుతారు, లేక ఒకే రోజు రిలీజ్ చేస్తారా అనేది మరి కొద్ది రోజులు వేచి చూస్తే గానీ తెలియదు.

## మగవాళ్లకి మతి పోగొట్టిన జయసుధ యాడ్.. ఎప్పుడైన చూశారా..!




తెలుగు చిత్ర పరిశ్రమలో సహజనటిగా గుర్తింపు తెచ్చుకున్నారు అందాల నటి జయసుద. అందం, అభినయంతో తెలుగు వారి హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న జయసుధ అప్పటి ఎన్టీఆర్ నుండి ఇప్పటి ఎన్టీఆర్‌తోను కలిసి నటించింది. ఐదు దశాబ్ధాలుగా వందలాది చిత్రాల్లో నటిస్తూనే ఉన్నారు. టాలీవుడ్‌లో మూడు తరాల నటులతో కలిసి నటించి అరుదైన ఘనత సంపాదించుకుంది జయసుధ. విజయ నిర్మల కృష్ణ నటించిన పండంటి కాపురం సినిమా ద్వారా వెండితెర ఎంట్రీ ఇచ్చిన జయసుధ ఈ సినిమాతో ఎంతగానో మెప్పించింది. ఈ సినిమా సమయానికి ఆమె వయసు కేవలం 14 సంవత్సరాలే కావడం గమనార్హం.

అప్పటి నుండి వెనుదిరిగి చూసుకోలేదు జయసుధ. ఈమె ఏడాది తిరగకుండానే స్టార్ అయిపోయింది. పైగా కృష్ణ లాంటి పెద్ద స్టార్ ఫ్యామిలీ సపోర్ట్ ఉండటంతో జయసుధ కెరీర్ పరుగులు పెట్టిందని చెప్పొచ్చు. అయితే ఈ రోజుల్లో స్టార్‌డమ్ వస్తే నటీమణులు పలు యాడ్స్‌లో నటించడం, షాప్ ఓపెనింగ్స్‌కి వెళ్లడం, సోషల్ మీడియాలో పలు బ్రాండ్స్ ప్రమోట్ చేయడం వంటివి చేస్తున్నారు. అంటే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుంటున్నారు. అయితే అప్పట్లో కమర్షియల్ యాడ్స్ చేయడం ఒక వింత. సావిత్రి వంటి కొందరు నటీమణులు అడపాదడపా ఒకటి అర యాడ్స్ లో నటించేవారు. ఇక జయసుధ కూడా ఓ యాడ్ చేసింది. మరి ఆ యాడ్ మరేదో కాదు లుంగీ యాడ్. లుంగీ యాడ్‌లో అప్పటి స్టార్ హీరోయిన్ జయసుధ కనిపించడంతో అంతా షాకయ్యారు. సహజ నటిగా గుర్తింపు పొందిన జయసుధ.. శంఖు మార్క్ లుంగీల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా చేయడం అందరిని ఆశ్చర్యపోయేలా చేసింది. సాధారణ లుంగీల కంటే వీటి రేట్ ఐదు నుంచి, పది రెట్లు ఎక్కువగా ఉండేదట. ఆ బ్రాండ్ ని ఇష్టపడేవారు మాత్రమే ఈ లుంగీలను కట్టేవారు. అయితే ఈ లుంగీల ప్రమోషన్ కోసం హీరోని కాకుండా సదరు కంపెనీ జయసుధ అప్రోచ్ కావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ లుంగీలను ఆడవాళ్లు కూడా కట్టుకునేవారట. అలా వారికి కూడా కంఫర్ట్ గా ఉండేవిధంగా ఈ లుంగీలను తయారు చేసేవారట. అంతేకాదు ఈ లుంగీలను పోటీ పడి కొనుక్కునేవారట. అందుకే అప్పుడు హీరోయిన్లలో యంగ్ సెన్సేషన్‌గా నిలిచిన జయసుధతో ఈ యాడ్ చేయించారట. 1973లో చేసిన ఈ అరుదైన యాడ్ క్లిప్ ఇప్పుడు వైరల్‌గా మారింది.

# విజయాలతో ముగించిన హైదరాబాద్

- 83 పరుగులతో గుజరాత్ ఓటమి
- మరో మ్యాచ్‌లో కోల్‌కతా పరాజయం



అహ్మదాబాద్/ఢిల్లీ, మే 25: ఐపీఎల్ 18వ సీజన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ విజయంతో ముగించింది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై 83 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది. తొలుత చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 230 పరుగులు చేసింది. బ్రెవిస్ (57), కాన్వే (52) అర్ధసెంచరీలతో రాణించారు. ప్రసిధ్ క్రిష్ణ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ 18.3 ఓవర్లలో 147 పరుగులకు కుప్పకూలింది. సాయి సుదర్శన్ (41) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అన్షుల్, నూర్ అహ్మద్ చెరో 3 వికెట్లు పడగొట్టారు.

### క్లాసెన్ సెంచరీ..

డబుల్ హెడర్‌లో భాగంగా ఢిల్లీ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 110 పరుగుల తేడాతో గెలుపును అందుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 278 పరుగులు భారీ స్కోరు చేసింది. క్లాసెన్ (105 నాటౌట్), హెడ్ (76) దూకుడుగా ఆడారు. అనంతరం కోల్‌కతా ఛేదనలో 18.4 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌటైంది. సునీల్ నరైన్ (31) టాప్ స్కోరర్. ఉనాద్కట్ 3 వికెట్లు పడగొట్టాడు.

# ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హవా..

### అత్యధిక స్కోర్ల రికార్డు మనోళ్లదే..!

ఐపీఎల్ అంటే గుర్తుకొచ్చేది ఆటగాళ్ల మెరుపులు. పవర్ హిట్టింగ్‌తో రికార్డు సెంచరీలు కొట్టేవాళ్లు కొందరైతే.. తమదైన బౌలింగ్ నైపుణ్యంతో వార్తల్లో నిలిచే క్రికెటర్లు మరికొందరు. కానీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మాత్రం సమిష్టిగా చరిత్రను తిరగరాస్తోంది. అలా అనీ ఒక్క సీజన్‌కే ఆ జట్టు ప్రకంపనలు పరిమితం కాలేదు. టీ20ల్లో విధ్వంసక ఆటకు కేరాఫ్ అయిన కమిన్స్ సేన పొట్టి క్రికెట్ ఆడితేగిడితే ఇలానే ఆడాలని నిరూపిస్తోంది. అవును.. ఇప్పటికే ఐపీఎల్‌లో అత్యధిక స్కోర్ కొట్టిన జట్టుగా రికార్డు నెలకొల్పిన ఆరెంజ్ ఆర్మీ 18వ సీజన్ ఆఖరి పోరులోనూ దంచేసింది. తద్వారా ఐపీఎల్ టోర్నీలో అత్యధిక స్కోర్లు చేసిన జట్టుగా మరో రికార్డు తన పేరిట రాసుకుంది సన్‌రైజర్స్. ఐపీఎల్‌లో అత్యధిక స్కోర్ల జాబితాలో సన్‌రైజర్స్ ఏకంగా తొలి నాలుగు స్థానాల్లో నిలిచింది. ఆరు టాప్ స్కోర్లను తీసుకుంటే అందులో.. ఐదు ఆరెంజ్ ఆర్మీ పేరిటే ఉండడం విశేషం.

### చిన్నస్వామి స్టేడియంలో

ఐపీఎల్‌లో 2016లో టైటిల్ కొల్లగొట్టిన తర్వాత.. హైదరాబాద్ జట్టు ఓ రేంజ్‌లో ఆడుతూ వస్తోంది. నిరుడు మినీ వేలంలో ప్యాట్ కమిన్స్ .. చిచ్చరపిడుగు ట్రావిస్ హెడ్‌లను కొనడంతో పదిహేడో సీజన్‌లో చిన్నస్వామి స్టేడియంలో సన్‌రైజర్స్ జట్టు విధ్వంసానికి రికార్డు స్కోర్



చిన్నబోయింది. ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్‌ల మెరుపులతో 3 వికెట్ల నష్టానికే 287 రన్స్ కొట్టింది కమిన్స్ బృందం. దాంతో, అప్పటివరకూ చెక్కుచెదరకుండా ఉన్న కోల్‌కతా రికార్డు తుడిచిపెట్టుకుపోయింది.

అంతేనా.. అదే ఎడిషన్‌లో ముంబైపై 277 రన్స్ కొట్టిన హైదరాబాద్.. 18వ ఎడిషన్ ఆరంభ పోరులో రాజస్థాన్ రాయల్స్‌పై విరుచుకుపడింది. ఇషాన్ కిషన్ మెరుపు సెంచరీతో 286 పరుగులతో రికార్డు సృష్టించింది. ఢిల్లీ వేదికగా జరిగిన డబుల్ హెడర్ రెండో గేమ్‌లో హెన్రిచ్ క్లాసెన్ విరోచిత శతకంతో గర్జింగా 278 పరుగులు చేసింది హైదరాబాద్. భారీ స్కోర్ల జట్టుగా ముద్రపడిన కమిన్స్ సే.. ఐపీఎల్ అంటే సన్‌రైజర్స్ ఆట చూడాల్సిందే అన్నంతగా గుర్తింపు తెచ్చుకుంది. నిరుడు రన్నరప్ అయిన హైదరాబాద్.. ఈసారి బౌలింగ్, బ్యాటింగ్ వైఫల్యంతో ప్లే ఆఫ్స్‌కు దూరమైంది. అభిమానులను బౌండరీల వర్షంతో ముంచెత్తే కావ్య మారన్ (%ఖుజఖ మీఖీఖఅ%) టీమ్.. రాబోయే (19వ) సీజన్‌లో మరిన్ని రికార్డుల దుమ్ముదులి పేందుకు సిద్ధం కానుంది.

# విజయంతో ముగించారు

- తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ విక్టరీ
- గుజరాత్ టైటాన్స్‌పై 83 పరుగులతో గెలుపు
- మెరిసిన బ్రెవిస్, నూర్

అహ్మదాబాద్: ఐపీఎల్-18 సీజన్ ఆసాంతం ఒడిదొడుకులతో సాగిన చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్రయాణం విజయంతో ముగిసింది. తమ చివరి లీగ్ మ్యాచ్‌లో చెన్నై.. టేబుల్ టాపర్స్ గుజరాత్ టైటాన్స్‌కు షాకిస్తూ ఆ జట్టుపై 83 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. డబుల్ హెడర్‌లో భాగంగా ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై.. నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 230 పరుగులు చేసింది.

'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' డెవాల్డ్ బ్రెవిస్ (23 బంతుల్లో 57బీ 4 ఫోర్లు, 5 సిక్స్‌లు), డెవాన్ కాన్వే (35 బంతుల్లో 52బీ 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఉర్విల్ పటేల్ (19 బంతుల్లో 37బీ 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఆయుష్ మాత్రె (17 బంతుల్లో 34బీ 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) బ్యాటింగ్‌లో మెరుపులు మెరిపించడంతో ఈ సీజన్‌లో సీఎస్‌కే తొలిసారి 200 పరుగుల మార్కును దాటింది. భారీ ఛేదనలో గుజరాత్.. 18.3 ఓవర్లలో 147 పరుగులకే కుప్పకూలింది. సాయి సుదర్శన్ (28 బంతుల్లో 41బీ 6 ఫోర్లు) టాప్ స్కోరర్. సీఎస్‌కే బౌలర్లలో అన్షుల్ (3/13), నూర్ అహ్మద్ (3/21), రవీంద్ర జడేజా (2/17) టైటాన్స్‌ను దెబ్బకొట్టారు.

### సమిష్టి విజయం

అర్షద్ ఖాన్ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే





ఆయుష్.. 6, 6, 4, 4, 6తో 28 పరుగులు పిండుకుని చెన్నైని టాప్ గేర్‌లోకి తెచ్చాడు. ఆ తర్వాత కాన్వే, ఉర్విల్.. స్కోరు వేగం తగ్గకుండా ధాటిగా ఆడటంతో 9 ఓవర్లకే చెన్నై 100 పరుగుల మార్కును అందుకుంది. ఈ ఇద్దరూ నిష్క్రమించినా ఆఖర్లో జడేజా (21)తో కలిసి బ్రెవిస్.. టైటాన్స్ బౌలర్లపై సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఛేదనలో మూడో ఓవర్లోనే సారథి గిల్ (13) వికెట్ కోల్పోయిన టైటాన్స్.. తర్వాత ఏ దశలోనూ కోలుకోలేదు.

బట్లర్ (5), రూథర్‌ఫర్డ్ (0), షారుక్ (13), తెవాటియా (14) విఫలమయ్యారు. ఆరంభంలో జడేజా, అన్షుల్ గుజరాత్‌ను దెబ్బతీస్తే నూర్ లోయరార్డర్ పనిపట్టాడు. కాగా ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌లాడి నాలుగింట్లో మాత్రమే గెలిచిన చెన్నై.. 8 పాయింట్లతో పదో స్థానంలో నిలిచింది. ఒక ఐపీఎల్ సీజన్‌లో పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానంలో నిలవడం చెన్నైకి ఇదే తొలిసారి కావడం గమనార్హం.

## టైటిల్‌తో క్యూరియాసిటీ పెంచేస్తున్న కార్తీక్ రాజు.. 80స్ స్టోరీతో..



కౌసల్య కృష్ణమూర్తి, అథర్వ సినిమాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మల్టీ టాలెంటెడ్ యాక్టర్ కార్తీక్ రాజు. ఇటీవలే శ్రీవిష్ణు నటించిన సింగిల్ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే కూడా అందించాడు. కార్తీక్ రాజు సరికొత్త టైటిల్‌తో సినిమాను లాంచ్ చేసి అందరి అటెన్షన్ తనవైపునకు తిప్పుకుంటున్నాడు. కార్తీక్ రాజు నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే' ఈ చిత్రానికి రాజా దుస్సా దర్శకత్వం వహిస్తున్నాడు.శ్రీ రామకృష్ణ సినిమా బ్యానర్ పై గాలి కృష్ణ నిర్మిస్తున్న ఈ మూవీ ఘనంగా పూజా కార్యక్రమాలతో లాంచ్ అయింది. కాగా ఈ చిత్రానికి అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే అంటూ డిఫరెంట్ టైటిల్‌ను పెట్టి సినిమాపై ఆసక్తిని పెంచేస్తున్నాడు. ఈ మూవీ లాంచ్ సందర్భంగా డైరెక్టర్ రాజా దుస్సా మాట్లాడుతూ.. ఇది ఒక పీరియాడిక్ సినిమా. హ్యూమర్ టచ్ ఇస్తూనే.. బలమైన భావోద్వేగాలతో సినిమా ఉండబోతుంది. వరంగల్‌లో 1980లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా సినిమా రాబోతుంది. శరవేగంగా షూటింగ్ షెడ్యూల్ ప్లాన్ చేశామని అన్నాడు. కార్తీక్ రాజు మాట్లాడుతూ.. 80స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా ఉండనుంది. సక్సెస్‌తో దూసుకెళ్తున్న కాజల్ చౌదరితో పనిచేయడం ఎక్జయిటింగ్‌గా ఉందన్నాడు.

## పాపం.. ఇప్పుడు ఈ బుట్టబొమ్మ పరిస్థితి ఏంటి ఇలా మారింది?



అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే ఒకలైలా కోసం అనే సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఆ తర్వాత మెల్లమెల్లగా స్టార్ హీరోల సరసన నటించే అవకాశం దక్కించుకుంది. మధ్యలో ఈ బ్యూటీకి వరుస హిట్స్ రావడంతో స్టార్ హీరోయిన్ అయింది. ఇక పూజా కెరీర్‌కి తిరుగు లేదు అని అనుకునే సమయంలో గ్రాఫ్ పడిపోయింది. వరుస ఫ్లాపులతో సినిమా అవకాశాలు అందిపుచ్చుకోవడమే కష్టం అయింది. ఇక వచ్చిన అవకాశాలు కూడా మెల్లమెల్లగా జారిపోతున్నాయి. దీంతో పూజా హెగ్డే కెరీర్ డైలమాలో పడింది. ప్రభాస్ తో రాధే శ్యామ్ చేసిన అమ్మడు ఆ నెక్స్ట్ మహేష్ తో గుంటూరు కారం చేసే ఛాన్స్ అందుకుంది. కాని ఎందుకో మధ్యలో తప్పుకుంది. ఆ తర్వాత తెలుగు సినిమాలు పూజాని పలకరించడం లేదు. ఇటీవల రెట్రో సినిమా ప్రమోషన్ సమయంలో పూజా హెగ్డే ఒక తెలుగు సినిమా చేస్తున్నట్టు వెల్లడించింది. ఐతే ఆ టీం అఫీషియల్ గా అనౌన్స్ చేసే దాకా వెయిట్ చేయాలని చెప్పింది. అయితే ఇప్పుడు ఆ ప్రాజెక్ట్ నుండి పూజాని తప్పించారని టాక్. సూర్య సినిమాలో నటించిన పూజా పెద్దగా ఇంపాక్ట్ క్రియేట్ చేయలేదని, అందుకే ఆమెని తప్పించారని ఇన్‌సైడ్ టాక్. అది నిజమా కాదా అన్నది మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశాక తెలుస్తుంది. ఏది ఏమైన పూజాకి ఇప్పుడు టఫ్ టైం నడుస్తుందని అనడంలో ఎలాంటి సందేహం లేదు.తెలుగులో అవకాశాలు దక్కించుకోలేకపోతున్న పూజా బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. వరుణ్ ధావన్ తో సినిమాకు రెడీ అవుతుంది. ఈ సినిమా హిట్ అయితే సౌత్‌లో పూజాని కనికరించే ఛాన్స్ ఉంది. పూజా ఎప్పటికప్పుడు సౌత్ మీద తన ఇంట్రెస్ట్ చూపిస్తూనే ఉంది. రామ్ చరణ్ నటిస్తున్నపెద్ది సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేస్తుందని ఇటీవల ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై క్లారిటీ అయితే రాలేదు. ఇక ఇదిలా ఉంటే టాలీవుడ్ ఫ్యాన్స్ పూజాకి ఒక్క ఛాన్స్ ఇవ్వండి, తనేంటో నిరూపించుకుంటుంది అని అంటున్నారు.

# 23 మూవీ రివ్యూ




భార్య, భర్త ఇద్దరూ సమానమే కానీ భర్త కాస్త ఎక్కువ సమానం అని ముళ్ళపూడి వెంకట రమణ చమత్కరించే వారు. అలానే చట్టం దృష్టిలో అందరూ సమానమే... కానీ కొందరు ఎక్కువ సమానం అని చెప్పుకోనే సంఘటనలు, తీర్పులు కొన్నింటిని మనం కళ్ళ ముందు చూస్తున్నాం. ఉన్నత వర్గాల వారికి సంబంధించిన తీర్పులలో చూపించే ఔదార్యం కోర్టులు అట్టడుగు వర్గాల వారి పట్ల చూపడటం లేదని కొందరు వాదిస్తూ ఉంటారు. అలాంటి వాదనను బలపరిచే విధంగా తెరకెక్కిన సినిమానే '23' (%×తీుఋఝుఅ వీశీశీఒబ%). గడిచిన మూడు దశాబ్దాలలో తెలుగు నేలపై జరిగిన మూడు దుర్ఘటనలను కంపేర్ చేస్తూ రాజ్ రాచకొండ ఈ చిత్రాన్ని తీశారు.

గతంలో 'మల్లేశం' బయోపిక్ ను తెలుగులోనూ, '8 ఎ.ఎం. మెట్రో' మూవీని హిందీలోనూ రాజ్ రాచకొండ రూపొందించారు. ఇప్పుడు 1993లో చిలకలూరి పేట బస్సు దహనం సంఘటన నేపథ్యంలో '23' సినిమాను రాజ్ దర్శకత్వంలో స్టూడియో 99 సంస్థ నిర్మించింది. దీనికి వెంకట్ సిద్ధారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. దగ్గుబాటి రానాకు చెందిన స్పిరిట్ మీడియా ఈ మూవీని పంపిణీ చేసింది.

కథ విషయానికి వస్తే... చిలకలూరి పేటలో ఉండే సాగర్ (తేజ) ఉద్యోగపరంగా ఎదురైన చేదు అనుభవంతో ఇక మీదట సొంతంగా ఇడ్లీ కొట్టు పెట్టుకోవాలని అనుకుంటాడు. గవర్నమెంట్ నుండి ఆర్థిక సాయం కోసం మధ్యవర్తులకు లంచం కూడా ఇస్తాడు. కానీ వాళ్ళు రేపు, ఎల్లుండి అంటూ తిప్పిస్తుంటారు. అదే సమయంలో తమ ఇంటి దగ్గర్లోనే ఉండే సుశీల (తన్మయి)తో అతను ప్రేమలో పడతాడు. తల్లి లేని సుశీలకు సాగర్ అంటే పిచ్చి ప్రేమ. ఎప్పుడెప్పుడు సాగర్ తో కొత్త జీవితం ప్రారంభిద్దామా అని ఎదురు చూస్తుంటుంది. వారిద్దరి మధ్య ఏర్పడిన సన్నిహిత బంధం కారణంగా ఆమె గర్భవతి అవుతుంది. పెళ్ళి చేసుకోవడం మినహా మరో గత్యంతరం లేదని తెలిసిన సాగర్... తన స్నేహితుడు దాసు (పవన్ రమేశ్) చెప్పిన ఓ సలహాను పాటిస్తాడు. హైదరాబాద్ నుండి చిలకలూరి పేట వస్తున్న బస్సును అడ్డగించి, అందులో పెట్రోల్ పోసి తగల పెడతామని ప్రయా ణీకులను బెదిరించి, వారి నుండి డబ్బులు గుంజుకోవాలని వీరిద్దరు ప్లాన్ చేస్తారు. అయితే వారి పథకం విఫలమై... చివరకు బస్సు తగలబడిపోతుంది. ఆ ప్రమాదంలో పిల్లలు, మహిళలతో సహా 23 మంది సజీవ దహనం అయిపోతారు. వీరిద్దరూ ప్రాణాలతో బయట పడతారు.

నిజానికి అసలు కథ ఇక్కడ నుండే మొదలవుతుంది. చేసిన తప్పు ఒప్పుకున్న వీరిద్దరికీ ఉరిశిక్ష విధిస్తుంది కోర్టు. పైన కోర్టులు సైతం ఈ తీర్పునే బలపరుస్తాయి. చివరకు రాష్ట్రపతి క్షమాభిక్షకు సైతం వీరు నోచుకోరు. అయితే... కొన్నేళ్ళ తర్వాత తెల్లవారితే వీరిని ఉరితీస్తారనగా... ఓ ఊహించని పరిణామంతో అది కాస్త ఆగిపోతుంది. ఉరిశిక్ష నుండి వీరు జీవిత ఖైదీలుగా మారతారు. అప్పటి నుండి ఏళ్ళ తరబడి జైలులోనే మగ్గుతూ ఉంటారు. ఇక్కడే ఈ చిత్ర రచయిత రంగావఝుల భరద్వాజ, దర్శకుడు రాజ్ రాచకొండ ఓ కీలకమైన అంశాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. చుండూరు (%జష్ట్రబఅఎబతీబ%) మారణకాండలోనూ, జూబ్లీ హిల్స్ (%జీబఎఱశ్రీవవ ్ఱశ్రీశ్రీం%) కారు బాంబు ప్రేలుడు లోనూ నేరస్థులుగా శిక్షను అనుభవించిన వారు... చట్టంలోని లొసుగుల కారణంగానూ, అధికారంలోని వారి మెడలు వంచీ... జైలు నుండి బయటకు వచ్చేశారని, కానీ చిలకలూరి పేట బస్సు దహనం కేసు లోని నేరస్థులు అలా బయటకు రాలేకపోయారని వాపోయారు. అంటే చట్టం దృష్టిలో అందరూ సమానం కాదని, కొందరికి చట్టం చుట్టమని ఈ సినిమా ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు. అయితే... 23 మంది సజీవ దహనానికి కారణమైన ఇద్దరు నేరస్థుల కోణం లోంచి వీరు కథను చూపడంతో ఇదంతా ఏకపక్షంగా సాగిపోయింది. నిజానికి చనిపోయిన ఇరవై మూడు మంది వ్యక్తుల కుటుంబ సభ్యులను కదిలించి, వారి కథలను సినిమాగా తెరకెక్కిస్తే... ఎలా ఉండేదో!?

### నటీనటులు, సాంకేతిక నిపుణులు

ఇందులో నటీనటులు చాలా మంది కొత్తవారు. అయినా తమ సహజ నటనతో ఆకట్టుకున్నారు. తేజ (%ువయిు%), తన్మయి (%ుఅఎుఎఱ%) చాలా చక్కగా తమ పాత్రలను పోషించారు. పవన్ రమేశ్... దాసు పాత్రలో లీనమైపోయాడు. తాగుబోతు రమేశ్ (%ుష్ట్రుస్త్రబఎశ్రీష్ట్రబ ుఎవంష్ట్ర%), ఝాన్సీ (%జీష్ట్రుఅంఱ%), ప్రణీత్, వేదవ్యాస్ వంటి వారు పాత్రోచితంగా చేశారు. పరిమితమైన బడ్జెట్ లో సహజత్వానికి దగ్గరగా సినిమాను తీశారు. మార్క్ కె రాబిన్ (%మీుతీని ఖ =శీఎఱఅ%) స్వరపర్చిన పాటలు బాగున్నాయి. నేపథ్య సంగీతం ఫర్వాలేదు. చంద్రబోస్ (%జష్ట్రుఅనతీుఎశీంవ%), రెహమాన్, సింధు మార్టిన్ పాటలకు సాహిత్యాన్ని సమకూర్చారు. ఇండస్ మార్టిన్ సంభాషణలు అర్థవంతంగానూ, ఆలోచింప చేసే విధంగా ఉన్నాయి. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ చక్కగా ఉంది.

### ఎలా ఉందంటే...

ఓ మూడ్ లో సినిమా చూసినప్పుడు కథకుడు, దర్శకుడి వాదనలో నిజం ఉందనే భావన ఖచ్చితంగా కలుగుతుంది. జైలు జీవితం గడిపే క్రమంలో ఆ ఇద్దరు నేరస్థులలో వచ్చిన మార్పులకు ప్రేక్షకులలో ఓ రకమైన సానుభూతి ఏర్పడుతుంది. ఇలాంటి వారు ఇంకా జైలులో మగ్గిపోవడం సబబు కాదనిపిస్తుంది. కానీ ఇదే తరహా వేరే కేసులలో తెలివిగా నేరస్థులు తప్పించుకున్నారు కాబట్టి ఈ కేసులోని నేరస్థులను సైతం క్షమించమని డిమాండ్ చేయడం ఏ రకంగా సమంజసం కాదు. 23 మంది అమాయక ప్రాణులను తమ స్వార్థ ప్రయోజనాల కోసం సజీవ దహనం చేసిన వారిని ఏ విధంగా జైలు నుండి తప్పించాలని కోరగలరు!? పైగా జైలు నిబంధనల కారణంగా ఇంకా వారు ఖైదీలుగా ఉన్నారు తప్పితే మరొకటి కాదు. దానికి సామాజిక వర్గాన్ని ముడిపెట్టి చూడటం, కోర్టులు ఆ రకంగానే చూస్తున్నాయని ఆరోపణలు చేయడం సబబుగా అనిపించదు. తెర మీద కనిపించే ఇద్దరు నేరస్థుల పట్ల మనకు సానుభూతి కలుగుతున్నా... మనసు లోపల ఎక్కడో... మరి అమాయకంగా అసువులు బాసిన ఆ 23 మంది సంగతి ఏమిటనే ప్రశ్న తొలిచి వేస్తుంది.

# ధనుష్, నాగార్జున ట్రాన్స్ ఆఫ్ కుబేరా.. టీజర్ అదిరింది!

ధనుష్ నాగార్జున రష్మిక ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం కుబేర . లవ్‌స్టోరి వంటి సక్సెస్‌ఫుల్ చిత్రం తర్వాత శేఖర్ కమ్ముల తన స్టైల్‌కు భిన్నంగా తెరకెక్కిచాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన పాట, గ్లిమ్స్ సినిమాప మంచి అంచనాలనే క్రియేట్ చేశాయి. జూన్ 20న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. ఈనేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్ కార్యక్రమాలు ప్రారంభించేందుకు రెడీ అయ్యారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆదివారం ఈ చిత్రం నుంచి ట్రాన్స్ ఆఫ్ కుబేరా అంటూ టీజర్ విడుదల చేశారు.సినిమా టీజర్ ప్రారంభమే నాదే నాదే.. నేల నాది.. గింజ నాది అంటూ పవర్‌పుల్ పాట బ్యాగ్రౌండ్‌లో ప్లే అవుతుండగా సినిమా కథను దాదాపు చెప్పే ప్రయత్నం చేశారు. అంతేకాదు ధనుష్, నాగార్జున, రష్మిక, బాలీవుడ్ నటులు జిమ్ షర్బ్ దలిప్ తహిల్ పాత్ర తీరులను చూయించి చాలా రోజులుగా ఈ మూవీ నుంచి అప్డేట్ కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు మంచి అదిరిపోయే ఫీల్ ఇచ్చారు. శేఖర్ కమ్ముల ఈ సారి కొత్తగా ఏదో చెప్పబోతున్నాడనేది అర్థమవుతోంది. శ్రీవేంకటేశ్వర సినిమాస్ అమిగోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించాడు.




## తారక్ ఫ్యాన్స్‌ని భయపెడుతున్న ఫ్లాప్ సెంటిమెంట్

సామాన్యులకే కాదు సినీ సెలబ్రిటీలకి కూడా కొన్ని సెంటిమెంట్స్ ఉంటాయి. ఎప్పుడు సినిమా పూజా కార్యక్రమం జరపాలి, ఏ దర్శకుడితో చేస్తే హిట్ అవుతుంది, ఏ హీరోయిన్‌తో చేస్తే మనకు ఫెచింగ్ అవుతుంది వంటివి కొందరు హీరోలు చెక్ చేసుకుంటారు. అయితే దాదాపు సినీ సెలబ్రిటీలకి సెంటిమెంట్ అనేది తప్పక ఉంటుంది. అయితే ఇప్పుడు తారక్ నటించిన వార్ 2 చిత్రం హిందీలో రిలీజ్ అవతున్న సమయంలో కొత్త సెంటిమెంట్ బయటకు వచ్చింది. గతంలో టాలీవుడ్ నుండి పలువురు హీరోలు హిందీలో తమ సినిమాలని రిలీజ్ చేసిన ఫలితాన్ని దక్కించుకోలేదు. ఈ క్రమంలో ఎన్టీఆర్ పరిస్థితి ఏంటని ముచ్చటించుకుంటున్నారు.

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జంజీర్ రీమేక్ తో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చాడు. ఇందులో ప్రియాంక చోప్రా కథానాయిక .అపూర్వ లాఖియా దర్శకత్వం వహించాడు. ఈ చిత్రాన్ని తెలుగులో తుఫాన్ టైటిల్ తో విడుదల చేశారు. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం రెండుచోట్లా ఒకే ఫలితం చవి చూసింది. దీంతో చరణ్ కి బాలీవుడ్ నుంచి తొలి సినిమాతోనే ఎదురు దెబ్బ తగిలింది. ఇక యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఛత్రపతి చిత్రాన్ని హిందీలో రీమేక్ చేసాడు. వి.వినాయక్ దర్శకత్వం వహించిన సినిమా భారీ హైప్ తో రిలీజ్ అయిన బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్ అయింది. ఇక పాన్ ఇండియా స్టార్ గా వెలిగిపోతున్న ప్రభాస్ .. హిందీ దర్శకుడు ఓం రౌత్‌తో కలిసి ఆదిపురుష్ చేశాడు. ఈ చిత్రం తెలుగు, హిందీలో విడుదల కాగా ఫ్లాప్‌గా నిలిచింది.



ఈ క్రమంలో మన టాలీవుడ్ హీరోలు బాలీవుడ్ లో ప్రయత్నం చేసేందుకు అంత ఆసక్తి చూడం లేదు. అయితే ఇప్పుడీ వైఫల్యాల పరంపర యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానుల్ని గందరగోళానికి గురి చేస్తోంది. తారక్ వార్ 2%-%తో బాలీవుడ్ లో లాంచ్ అవుతున్న నేపథ్యంలో ఈ చిత్రం హిట్ అవుతుందా, లేదా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందులో తారక్ నెగిటివ్ రోల్ పోషిస్తున్నాడు. హీరోగా హృతిక్ రోషన్ నటిస్తున్నాడు. %-%వార్ ఫ్రాంచైజీలో భాగంగా వచ్చిన %-%వార్ 2%-%ని టాలీవుడ్ మార్కెట్ కోసం తారక్ ని రంగంలోకి దించి చేసారు. అయితే చరణ్, ప్రభాస్ ల బాలీవుడ్ వైఫల్యం చెందగా, ఇప్పుడు అదే బాటలో తారక్ పయనిస్తాడా అనేది చూడాలి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609